www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609

బుధవారం

# వెలుతురు

రంగారెడ్డి। 01, మే 2024

తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 342, పేజీలు: 12, వెల: రూ.5/-

వెలుతురు TV NEWS

## మల్లు రవి ఓటమికే కృషి చేస్తా...

### పిఏ మధుసూదన్ రెడ్డి

**ఆయన నాకు జీతం ఏమి ఇవ్వటం లేదు...?!**

**గత మూడు రోజులుగా ఫోన్‌లో స్పందించని మల్లు రవి**

**అంతకంటే బిజీగా ఉన్న అంటున్న పిఏ మధుసుధన్ రెడ్డి**

**గ్రౌండ్ లేవల్ కార్యకర్తలకు స్పందించని అభ్యర్థిగా మల్లు రవిపై కామెంట్స్**

**పెదవి విరుపు పరిస్థితిలో కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాలు.**

నాగర్ కర్నూల్, వెలుతురు, ఏప్రిల్ 30: వివరాల్లోకి వెళితే నాగర్ కర్నూల్ యంపి పార్లమెంట్ నియోజకవర్గం ఏడు నియోజక వర్గాలతో అనగా కొల్లాపూర్, వనపర్తి, కల్వకుర్తి, అచంపేట్, నాగర్ కర్నూల్, గద్వాల, అల్లంపూర్ లతో యస్సి రిజర్వేషన్‌తో అత్యంత కీలక పార్ల మెంట్ నియోజకవర్గంగా కాంగ్రెస్ కంచుకోటగా ఉండి గెలుపుకు అత్యంత చేరువలో అవకాశాలు మెండుగా ఉన్న నియోజకవర్గంగా ఉంది. ఇట్టి నియోజకవర్గంలో అల్లంపూర్ ఎమ్మెల్యే సంపత్ మల్లు రవి ల మధ్య దోబూచులాడి సంపత్ ఆవేశపరుడు అందరినీ కలుపుకొని పోలేడు అన్నటువంటి కారణాన్ని ముందుపెట్టి గతంలో నాగర్ కర్నూల్ కు ప్రాతినిధ్యం వహించి గెలుపుకోసం పార్టీని వీడకుండా సీనియర్ నాయకుడుగా ఉన్నాడన్న కారణంతో మల్లు రవికి టికెట్ వరించింది. కానీ నాటినుండి మల్లు రవికి గెలుస్తాన్నన్న ధీమా ఎక్కువ అయ్యిందో లేదా కాంగ్రెస్ గాలి ఉంది అన్న ఆలోచన పెరిగిందో తెలియదు. కానీ గ్రామ స్థాయి కార్యకర్తలతో మనోడి కలయిక ఒంటిపెదవి కోసం నక్క ఆశిం చించిన ఘటన గుర్తుకు చేసేలా మారింది. దీనికి తోడు పి ఏ మధుసూదన్ రెడ్డి యవ్వారం అంతకు మించి ఉంది. ఎవడైనా పనిచేస్తే అభిమానంతోనో లేక జీతం కోసమో పని చేస్తారు. ఇక్కడ మల్లు రవి ఓటమి కోసం పనిచేస్తున్నట్టుగా ఉంది ఇతగాడి యవ్వారం. యంపి అభ్యర్థి ప్రజలతో మమేకం అవ్వటంలో బిజీగా ఉండి అతని కోసం ఫోన్ చేసే కార్యకర్తల కోసం, నాయకుల కు సమాచారం ఇవ్వటం కోసం పి ఏ ని పెట్టుకుంటే



నాకేమన్నా జీతమిస్తున్నాడా ప్రతిసారి స్పందించ డానికి అనటంతో అవాక్కయ్యే పరిస్థితి ఏర్పడింది. అంటే గెలుపు కోసం మల్లు రవి ప్రయత్నం ఓటమి కోసం పి ఏ మధు సుధన్ రెడ్డి ప్రయత్నం అన్నఛందంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిస్థితి ఉంది అనవచ్చు.

ఇక కాంగ్రెస్ పార్టీ గెలుపే రేవంత్ లక్ష్యంగా కృషి చేస్తుంటే అర్ధదిమాక్ ల అవకాశ వాదులతో కాంగ్రెస్ కు ఎప్పుడు ముప్పే అనే పరిస్థితి సైతం పి ఏ ప్రవర్తన తో వెలుగు చూస్తుంది. ఒక కార్యకర్త లేదా ఒక నాయకుడు గ్రౌండ్ లెవెల్ లో జరిగే విషయాలపై ఎప్పటికప్పుడు చేరవేస్తుంటే మాకు టైం లేదు అందుకే మూడు రోజుల నుండి ఫోన్ ఎత్తటంలేదు అంటూ స్పందించిన వ్యక్తులు రేపు గెలిచాక మళ్ళీ ఐదేళ్ల వరకు బిజీ అంటా రేమో అర్థంకాని పరిస్థితిలో అయోమయంలో కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

ఇక కార్యక్రమాల సమాచారం లేనిది మేము ఎలా వెళ్ళాలి అనేది నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పరిస్థితి.

## ఎన్నికల వేళ ఊహించని రీతిలో

# ఇరుకునపడ్డ బీజేపీ..!



### కాంగ్రెస్‌కు బ్రహ్మాస్త్రం అందించిన మోడీ..

### బంగారం, పుస్తెలతాడు లాక్కుని ముస్లింలకు పంచిపెడుతుందంటూ కాంగ్రెస్‌పై ఇటీవల బీజేపీ చేసిన ఆరోపణలకు కౌంటర్‌గా రిజర్వేషన్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30: బంగారం, పుస్తెలతాడు లాక్కుని ముస్లింలకు పంచిపెడుతుందంటూ కాంగ్రెస్‌పై ఇటీవల బీజేపీ చేసిన ఆరోపణలకు కౌంటర్‌గా రిజర్వేషన్ ఇష్యూను హస్తం నేతలు ప్రచారంలోకి తెచ్చారు. ప్రధాని మోడీ రాజస్థాన్‌లో ఇటీవల ఎన్నికల ప్రచారంలో చేసిన కామెంట్లతో రిజర్వేషన్ అంశం తెరపైకి వచ్చింది. ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేస్తామంటూ బీజేపీ నేతలు కామెంట్ చేయడంతో అలజడి నెలకొన్నది. దీనిని క్యాచ్ చేసిన కాంగ్రెస్.. దేశవ్యాప్తంగానే ఈ విషయాన్ని ప్రచారం చేస్తూ లోక్‌సభ ఎన్నికలకు ట్రంప్ కార్డులాగా వాడుకోవాలని భావించింది. అందులో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి శనివారం మీడియా సమావేశంలో లోతైన వివరణ ఇచ్చారు. ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయడంలో భాగంగానే బీజేపీ రిజర్వేషన్ తుట్టెను కదిపిందని తెలిపారు. ఈ అంశం రెండు పార్టీల మధ్య హాట్ టాపిక్‌గా మారింది.

**రంగంలోకి ఆర్ఎస్ఎస్ చీఫ్**

ఎన్నికల సమయంలో రిజర్వేషన్ అంశం చేటు తెస్తుందని భావించిన బీజేపీ నేరుగా ఆర్ఎస్ఎస్‌నే రంగంలోకి దించిందని, ఆ సంస్థ చీఫ్ మోహన్ భగవత్‌తోనే స్టేట్‌మెంట్ ఇప్పించక తప్పలేదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల విషయంలో తమకు భిన్నాభిప్రాయం లేదని, ఆ విధానానికి తాము వ్యతిరేకం కాదని, రిజర్వేషన్లను తమ సంస్థ పూర్తిగా సమర్థిస్తుందని మోహన్ భగవత్ హైదరాబాద్ వేదికగా స్పష్టత ఇచ్చారు. ఒక స్పష్టమైన లక్ష్యంతో భారత రాజ్యాంగం రిజర్వేషన్లను కల్పించిందన్నారు. అభివృద్ధి జరిగేంత వరకూ అవి ఉండాల్సిందేనని నొక్కిచెప్పారు. రిజర్వేషన్లను ఎత్తివేయాలనేది ఆర్ఎస్ఎస్ విధానంగా కొద్దిమంది (సీఎం రేవంత్‌రెడ్డి పేరును ప్రస్తావించకుండా) మాట్లాడుతున్నారని, కానీ అందులో వాస్తవం లేదన్నారు.



**ప్లాన్‌లో భాగంగానే రేవంత్ కామెంట్**

రిజర్వేషన్లపై రాజస్థాన్‌లో ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలతో దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ సెక్షన్ ప్రజల్లో ఆందోళన నెలకొన్నది. కాంగ్రెస్ ఆ అంశాన్ని టేకప్ చేసి జనంలోకి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నది. కేవలం తెలంగాణలో మాత్రమే కాకుండా అన్ని రాష్ట్రాల్లోనూ దీనిపై లోక్‌సభ ఎన్నికల వరకూ చర్చ పెట్టాలని నేతలను ఆదేశించింది. అందులో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి బీజేపీ కోరుకుంటున్న 400 సీట్ల లక్ష్యం వెనక ఉన్న ఎజెండాపై విమర్శలు గుప్పించారు. పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజారిటీ తెచ్చుకుని రాజ్యాంగ సవరణ చేసి మను ధర్మాన్ని అమలు చేయడం, దేశాన్ని హిందూ రాజ్యంగా ప్రకటించడం దాని వెనక ఉన్న లక్ష్యమని ఆరోపించారు. రాష్ట్ర జనాభాలో సుమారు 85% ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లింలే కావడంతో రిజర్వేషన్లపై బీజేపీ చేసిన ప్రకటన ప్రభావం తీవ్రంగానే పడనున్నది.

మెజారిటీ సెక్షన్ ప్రజల్లోని ఆందోళనను పరిగణనలోకి తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి ఒకవైపు రిజర్వేషన్ల అంశాన్ని, మరోవైపు పార్టీపరంగానే తీసుకున్న కులగణన అనే విధానపరమైన నిర్ణయాన్ని ప్రస్తావించారు. రిజర్వేషన్ అంశానికి జనంలో ఉన్న ఎమోషన్, సెంటిమెంట్‌ను వాడుకుని సామాజికంగా వెనకబడిన వర్గాలపై బీజేపీ సర్జికల్ స్ట్రైక్ చేయబోతున్నదనే మెసేజ్‌ను మీడియా కాన్ఫరెన్సు ద్వారా పాస్ చేయడంలో మిగతా.. 2లో

## అమిత్ షాను ఆవరించిన

# కెసిఆర్ ఆత్మ

- అందుకే ఢిల్లీ పోలీసులను పంపారు
- తెలంగాణకు పట్టిన చీడ కెసిఆర్
- దేశంలో జరగబోయేవి ఫైనల్స్
- ఇందులో కాంగ్రెస్‌ను గెలిపించాలి
- బిఆర్ఎస్, బిజెపిల మధ్య అవగాహన ఉంది
- పరకాల జనజాతర సభలో రేవంత్ రెడ్డి

వరంగల్,ఏప్రిల్30(వెలుతురు): కేసీఆర్ ఆత్మ అమిత్ షాను ఆవహించిందని.. అందుకే తనపై ఢిల్లీలో కేసు పెట్టారని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అమిత్ షా ఢిల్లీ నుంచి



కాంగ్రెస్ భవన్ కు పోలీసులను పంపారని రేవంత్ రెడ్డి అన్నారు. పరకాల జన జాతర సభలో రేవంత్ రెడ్డి కేసీఆర్, నరేంద్ర మోదీలపై మండిపడ్డారు. దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీల పక్షాన నిలబడితే గుజరాత్ పెత్తందారులు, ఢిల్లీ సుల్తాన్ లు కేసు పెట్టారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కార్యకర్తలు అండగా నిలబడితే ఢిల్లీ అయినా మిగతా.. 2లో

## టెన్త్ ఫలితాలు విడుదల

- ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదు
- మళ్లీ అమ్మాయిలదే హవా
- నిర్మల్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్
- జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు

హైదరాబాద్,ఏప్రిల్30 (వెలుతురు): తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పది ఫలితాలను విడుదల చేశారు. టెన్త్ ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.31 శాతానికి పెరిగింది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా






4,91,862 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. టెన్త్ ఫలితాల్లో నిర్మల్ జిల్లా 99.05 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 65.10 శాతంతో వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది. సిద్దిపేట 98.65 శాతంతో రెండో స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 శాతంతో మూడు స్థానంలో నిలిచింది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసారి కూడా పదో తరగతి ఫలితాల్లో అమ్మాయిలు సత్తా చాటారు. బాలురు కంటే 3.81 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇక ప్రైవేట్ మిగతా.. 2లో


## బీజేపీతోనే అన్ని రంగాలలో అభివృద్ధి

- బిజెపిలో చేరిన మల్కాజిగిరి టిడిపి నేతలు
- కండువా కప్పి ఆహ్వానించిన ఈటెల
- పలు ప్రాంతాల్లో జోరుగా ప్రచారం

హైదరాబాద్,ఏప్రిల్30(వెలుతురు): బీజేపీతోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమని మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం మల్కాజిగిరికి చెందిన టీడీపీ నాయకులు, అడ్వకేట్ సుధీర్, ఫోరమ్ ఫర్ బెటర్ మల్కాజిగిరి ఉపాధ్యక్షుడు రాకేష్ తదితరులు ఈటల



సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోహన్‌యాదవ్, భాను, కృష్ణ, శ్రీలతరెడ్డి, దీప్తి, సంధ్య, వేణు, మహేషయాదవ్, రాజశేఖర్, మహేందర్ పాల్గొన్నారు. మౌలాలి డివిజన్‌లోని అక్షిత అపార్ట్‌మెంట్‌లో కార్పొరేటర్ గున్నాల సునీతాయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మిగతా.. 2లో



## రాష్ట్రంపై నిప్పులు కక్కుతున్న భానుడు


- ఎండలకు తోడు ఉక్కపోతలు

హైదరాబాద్,ఏప్రిల్30(వెలుతురు): రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. భానుడు నిప్పులు కక్కుతున్నాడు. మండే ఎండలకు తోడు ఉక్కపోతకు ప్రజలు ఉకిరిబికిరి అవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కన్నా దాదాపు ఐదు డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొద్ది రోజులుగా ప్రమాద హెచ్చరిక స్థాయి 45 డిగ్రీల మారును దాటి ఎండలు మండుతున్నాయి. ఏడు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 45.4 డిగ్రీలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈ జిల్లాలోని మాటూరు, తిమ్మాపురంలో 45.1 డిగ్రీలు, నిడమనూరు, కామారెడ్డిగూడెంలో 44.8, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో 45.3 , ములుగు జిల్లా మంగపేటలో 45.3, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లేగోరి మండలం రాగొంలో 45.2, ఖమ్మం జిల్లా మిగతా.. 2లో

## కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ

- రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారలకు తెగింపు
- ఫేక్ వీడియోపై తీవ్రంగా స్పందించిన అమిత్ షా
- రిజర్వేషన్ల బలోపేతం బిజెపికే సాధ్యం అని వెల్లడి
- మతపరమైన రిజర్వేషన్లను అంగీకరించబోమని స్పష్టీకరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్30 (వెలుతురు): రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారలకు తెగించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. దిగజారుడు రాజకీయాలకు ఇది పరాకాష్టగా చెప్పుకొచ్చారు. అమిత్ షా చెప్పినట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. తాజాగా అమిత్ షా దీనిపై స్పందిస్తూ..



కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆ పార్టీ అసహనంతోనే ఫేక్ వీడియోలు తయారు చేస్తోందని మండిపడ్డారు. తమ మాటలు వక్రీకరించి దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. అయితే మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇచ్చేందుకు భాజపా వ్యతిరేకమని మరోసారి స్పష్టం చేశారు. '400 సీట్లు దక్కించుకున్న తర్వాత భాజపా రిజర్వేషన్లను రద్దుచేస్తుందంటూ మిగతా.. 2లో





## పదేళ్ల పాలనలో అన్నీ అవినీతి, అక్రమాలు

- అయినా మళ్లీ అబద్దాలతో మోసం చేసే యత్నం
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి విక్రమార్క

ఖమ్మం,ఏప్రిల్30(వెలుతురు): పదేళ్ల పాలన చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నోటికొచ్చిన అబద్దాలు మాట్లాడుతున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పాపాలపై స్పందించకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు నానా తంటాలు పడుతున్నారని మండిపడ్డారు. తాము చేసిన ఆరోపణలపై ఇంతవరకు స్పందించలేదన్నారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, చిప్ప అందించిన ఘనుడు కెసిఆర్ అన్నారు. మంగళవారం కూసుమంచిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భట్టి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్ళు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఒక్క హామీని కూడా అమలు చేయని ఆయన ఈరోజు మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలో రాగానే ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రెండు వందల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, రూ.500 కే గ్యాస్ పథకాలు అమలు చేశామని తెలిపారు. రైతులపైన మిగతా.. 2లో

GeneralNEWS

# అమిత్ షాను ఆవరించిన కెసిఆర్ ఆత్మ

**మొదటిపేజీ తరువాయి..**
గుజరాత్ అయినా భయపడే ప్రసక్తే లేదని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర సంస్థలు అయిన ఈడీ, ఇన్కమ్ టాక్స్ లతో దాడులు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

## నయా గోబెల్స్ కెసిఆర్

### అబద్దాల ప్రచారంపై మండిపడ్డ సిఎం రేవంత్

### గతేడాది ఓయూ వార్డెన్ లేఖ విడుదల

**హైదరాబాద్,ఏప్రిల్30(వెలుతురు):** కేసీఆర్‌ను చూస్తే గోబెల్స్ మళ్లీ పుట్టాడనిపిస్తోందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. వెళ్లి ప్రతి చోట ఉస్మానియా యూనివర్శిటీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నీరు, విద్యుత్ కొరత కారణంగా తెలంగాణలోని యూనివర్శిటీలు మూసివేస్తున్నారన్న ప్రచారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. గత రెండు మూడు రోజుల నుంచి జరుగుతున్న ప్రచారంపై ఎక్స్ వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి... గతంలో కూడా వేసవి సెలవులు సమయంలో ఇలాంటి సర్క్యులర్ వచ్చిందని అన్నారు. అదేదో ఇప్పుడే వచ్చినట్టు కొందరు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో రేవంత్ రెడ్డి చేసిన పోస్టులో ఏమన్నారంటే...'మొన్న సూర్యాపేటలో, నిన్న మహబూబ్ నగర్‌లో, ఈ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాడు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న 2023 మే లో కూడా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ న్ వేసవి సెలవులకు సంబంధించి, నెల రోజుల పాటు హాస్టళ్లు, మెస్‌లు మూసివేయడం గురించి నోటీసునే జారీ చేశారు. అందులో కూడా విద్యుత్, నీటి కొరతల గురించి ప్రస్తావించారు. కాంగ్రెస్ వచ్చాకే యూనివర్సిటీ మూసేస్తున్నట్టు దిక్కుమాలిన దివాళా కోరు ప్రచారం చేయడం కేసీఆర్ దిగజారుడుతనానికి పరాకాష్టఅని రేవంత్ విమర్శలు చేశారు.

తెలంగాణ పౌరుషం ఎవరి ముందు తల వంచేలా చేయబోదని అమిత్ షాను ఉద్దేశించి అన్నారు. ఢిల్లీ పోలీసులే కాదు, సరిహద్దుల సైన్యాన్ని దింపినా తెలంగాణకు ఎట్లా వస్తారో చూస్తానని రేవంత్ రెడ్డి సవాలు విసిరారు. నిజాం విముక్తి నుంచి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రానికి పట్టిన చీడ పీడ



అయిన కేసీఆర్ ను వదిలించుకున్నామన్నారు. ఓటర్లు చంద్రశేఖర్ రావు లాంటి పాము తోక, నడుముపై తొక్కారని.. అందుకే చిన్నగా పడగలేస్తుందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో జరగబోయే ఎన్నికలు ఫైల్స్ అని.. కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని అన్నారు. నామా నాగేశ్వరరావుకు మద్దతుగా కేసీఆర్ చేసిన ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలపైనా రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రంలో హంగ్ వస్తుందని నామా నాగేశ్వరరావు మంత్రి అవుతారంటే దాని అర్థం ఏమిటని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ వేరు వేరు కాదని రేవంత్ రెడ్డి అన్నారు. రెండు పార్టీల ఆలోచనలు, ఎన్నికల విధానం ఒక్కటేనని అన్నారు. ఆరూరి రమేష్ ను బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి పంపారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీని గెలిపించడానికి బీఆర్ఎస్ కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలారా మీ ఆత్మ గౌరవాన్ని బీజేపీకి కేసీఆర్ తాకట్టు పెట్టారని అన్నారు. కేసీఆర్ మాటలతో బీజేపీ బీఆర్ఎస్ పొత్తు స్పష్టమైపోయిందని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ ఎన్నికల ముందు చంద్రబాబుతో పొత్తు పెట్టుకుందని.. ఎన్నికల తర్వాత కేసీఆర్ తో పొత్తు పెట్టుకోబోతుందని రేవంత్ రెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఏకమై బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ బస్సు యాత్ర తిక్కలోడు తిరునాళ్లకు పోయినట్టే ఉందని అటు ఇటు ఎక్కుడు దిగుడే సరిపోతుందని రేవంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను రెండు లక్షల మెజార్టీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు. అంబేద్కర్ సిద్దాంతాలను అవలంబిస్తూ కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు ఇచ్చింది కాబట్టే అనేక మంది దళిత, గిరిజనులు ప్రజాప్రతినిధులు అయ్యారని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నేతలు రిజర్వేషన్లు రద్దు చేస్తామని.. మాకు 400 సీట్లు ఇవ్వాలని కోరుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు.

# కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట

**మొదటిపేజీ తరువాయి..**
కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఆ మాటలన్నీ నిరాధారమైనవి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లకు మా పార్టీ మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేసారు. నాతోపాటు మా పార్టీకి చెందిన ఇతర నేతల నకిలీ వీడియోలను ప్రచారం చేసే స్థాయికి వారి అసహనం పెరిగిపోయింది. ముఖ్య మంత్రులు, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఇతరులు ఈ ఫేక్ వీడియోను వ్యాప్తి చేశారు. ప్రస్తుతం ఆ పార్టీకి చెందిన ఒక ప్రముఖనేత క్రిమినల్ నేరాన్ని ఎదుర్కొంటున్నారు. ఇవన్నీ వారి అసంతృప్తిని వెల్లడి చేస్తున్నాయి. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రాజకీయాలను మరింత దిగజార్చేపనిలో ఉన్నారు. ఈ తరహా దృశ్యాలను ప్రచారం చేసి, ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేయడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఏ ప్రధాన పార్టీ కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకూడదు' అని అమిత్ షా అన్నారు. తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఫేక్ వీడియోలతో కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ఎప్పుడైనా..ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రక్షించేది బీజేపీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లకు మద్దతిచ్చేది కూడా బీజేపీనే అని చెప్పారు. ఇదే విషయాన్ని తాను గతంలో ప్రధాని నరేంద్ర మోదీకి కూడా చెప్పినట్లుగా అమిత్ షా గుర్తుచేశారు. గౌహతిలో విలేకరుల సమావేశంలో అమిత్ షా ఈ కామెంట్స్ చేశారు.

2023లో హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడిన వీడియోను ఎడిట్ చేసిన వీడియో సోషల్ మీడియాలో షేర్ చేయగా అది వైరల్‌గా మారింది. అందులో అమిత్ షా.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని మాట్లాడినట్లుగా ఉంది. దీంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు దాటితే రిజర్వేషన్లను రద్దు చేసేందుకు బీజేపీ సిద్ధమవుతోందంటూ పలువురు కాంగ్రెస్ నాయకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫేక్ వీడియోను కేంద్ర హోంశాఖ సీరియస్ గా తీసుకుంది. హైదరాబాద్ తో పాటుగా పలు ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. కర్ణాటకలో తమ మిత్రపక్షం జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించినవిగా చెప్తున్న అభ్యంతరకర వీడియోలపై స్పందించారు. 'దేశంలో మేం మాతృ శక్తికి అండగా నిలుస్తామన్నది స్పష్టం. అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు. అది ఆ రాష్ట్ర శాంతిభద్రతల అంశం. మేం విచారణకు అనుకూలంగా ఉన్నాం. ఆ ఘటనపై చర్యలు తీసుకుంటామని జేడీఎస్ కూడా ఇప్పటికే ప్రకటించింది' అని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని నియోజకవర్గాలైన అమేఠీ, రాయబరేలీలో రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ పోటీ గురించి అడగ్గా..'వారు బరిలో ఉంటారా? లేదా? అనేది తెలీదు. అయితే వారిలో గందరగోళం చూస్తుంటే.. ఆత్మవిశ్వాసం లేనట్లు కనిపిస్తోంది. ఆ పార్టీ అగ్రనేతలు సొంత సీట్లను వదిలిపారిపోయిన పరిస్థితి ఉందని తెలిపారు.

# బీజేపీతోనే అన్ని రంగాలలో అభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి..**
ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున విచ్చేసి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసుదేవరావు, డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, లింగరావు, మురళీకృష్ణ, జగదీష్ యాదవ్, కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు. ఘట్‌కేసర్ రూరల్... కేంద్రంలోని బీజేపీ సర్కార్ అన్ని వర్గాల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుందని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తెలిపారు. మండలంలోని కచవానిసింగారం, సుప్రభాత్‌టౌన్‌షిప్?లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్?కు చెందిన మాజీ సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డి తన అనుచరులతో కలిసి ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ... మోదీ గ్యారంటీతో దేశంలో బీజేపీకి 400 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు, ప్రధానకార్యదర్శి ప్రభంజన్‌గౌడ్, కౌన్సలర్ గొంగ్గళ్ళ మహేష్, నాయకులు అచ్చిని నర్సింహ, బసవ రాజుగౌడ్, శివరాజ్‌గౌడ్, సురేష్, శంకర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



రామంతాపూర్‌లో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ఇంటింటికి తిరుగుతూ ఈటలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. వారితో పాటు రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీనివాణి వెంకట్‌రావు, కౌన్సిలర్ రావుల రవీందర్‌గౌడ్, సీనియర్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు. బాలకృష్ణనగర్, రామంతాపూర్ డివిజన్, 265 బూత్ పరిధిలో మంగళవారం బూత్ అధ్యక్షుడు పదిగం బాలాజీ, కో ఆర్డినేటర్ నాగేస్ ఆధ్వర్యంలో రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్‌రావు మహిళా కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. మంగళవారం బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా మీడియా కన్వీనర్ వై గోపి ఆధ్వర్యంలో మచ్చబొల్లారం డివిజన్ పలు కాలనీలలో ఈటలకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో నిజాంపేట్‌లో నిర్వహించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జే.పీ.నడ్డా రోడ్‌షోకు మచ్చబొల్లారం డివిజన్ నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఓల్డ్ మిర్జాలగూడ లో సీనియర్ బీజేపీ నాయకులు ఉరపల్లి రాంబాబు ఆధ్వర్యంలో కమలదండు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# లోక్‌సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్ల లక్ష్యం

### బిజెపి పనితీరుకు ప్రజలు పట్టం కడతారు

### కాంగ్రెస్ మునిగిపోతున్న నావ అన్న రాజ్‌నాథ్

**భోపాల్,ఏప్రిల్30(వెలుతురు):** లోక్‌సభ ఎన్నికల్లో 400 కు పైగా సీట్ల లక్ష్యాన్ని బీజేపీ సాధించి తీరుతుందని , కేంద్రంలో మూడోసారి తమ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని దేశ ప్రజల స్థిర నిశ్చయంతో ఉన్నారని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ పొత్తు తమపై ఎలాంటి ప్రభావం చూపించదని, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా యూపీ ప్రజలు లబ్ది పొందుతున్నారని రాజ్‌నాథ్ చెప్పారు. కుల, మత ప్రసక్తి లేకుండా ఎలాంటి వివక్షకు తావులేని విధంగా తాము పనిచేస్తున్నామని , ప్రజలు కూడా దీనిని అర్థం చేసుకున్నారని అన్నారు. విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో కూడా ఎలాంటి పసలేదని తాము అమేథీ, రాయబరేలి లో కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. దక్షిణాదిలోనూ బీజేపీ మంచి ఫలితాలను సాధిస్తుందని రాజ్‌నాథ్ అభిప్రాయపడ్డారు. ప్రధాన మంత్రి ప్రజాదరణకు తిరుగులేదని, దక్షిణాదిలోనూ బీజేపీ సీట్లు కచ్చితంగా పెరుగుతాయని చెప్పారు. కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలో తాను పర్యటించానని, ఆయా చోట్ల వాతావరణం బీజేపీకి అనుకూలంగా ఉందని తెలిపారు. భారత సామాజిక వ్యవస్థలో రిజర్వేషన్లు అంతర్భాగమని, అవి యథాతథంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. రాజ్‌పుత్ ఓటర్లతో బీజేపీ పటిష్ఠ బంధం కలిగి ఉందనే విషయం అందరికీ తెలిసిందేనని చెప్పారు. రిజర్వేషన్లు ఉన్నాయి. అలాగే ఉంటాయి అని స్పష్టం చేశారు.

ఖాండ్వా: కాంగ్రెస్‌ను 'మునిగిపోతున్న నౌక'తో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పోల్చారు. నౌకకు అడుగున చిల్లు పడిందని, అది మునిగిపోకుండా ప్రపంచంలోని ఏ శక్తీ కాపాడలేదని జోస్యం చెప్పారు.
మధ్యప్రదేశ్ లోని ఖాండ్వా, బద్వానీ జిల్లాల్లో జరిగిన ఎన్నికల



ప్రచార సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గాంధీ కుటుంబంపై రాజ్‌నాథ్ సింగ్ విమర్శలు గుప్పిస్తూ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ప్రజాస్వామ్యం ఏర్పడినందున కాంగ్రెస్‌ను రద్దు చేయాలని మహాత్మాగాంధీ చెప్పారని, అయితే ఆయన అభ్యర్థనను కాంగ్రెస్ పెడచెవిన పెట్టిందని అన్నారు. మహాత్మాగాంధీ ఏదైతే చెప్పారో దానిని పరిపూర్ణం చేసేందుకు దేశ ప్రజలు ఇప్పుడు స్థిరనిశ్చయంతో ఉన్నారని, కచ్చితంగా దేశంలో కాంగ్రెస్ అనేది లేకుండా చేస్తారని అన్నారు.జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ వంటి నేతలంతా పేదరికాన్ని నిర్మూలిస్తామని చెప్పిన వాళ్లేనని, అయితే ఆ పని చేయడంలో వాళ్లు విఫలమయ్యారని రాజ్‌నాథ్ అన్నారు. మోదీ ప్రభుత్వం పదేళ్లలో సమర్థవంతంగా 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చారని తెలిపారు సూరత్, ఇండోర్ అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిదంటూ విపక్షం ఆరోపిస్తోందని, కాంగ్రెస్ అభ్యర్థులు గతంలో ఏకగ్రీవంగా 20 సార్లు గెలిచారని గుర్తుచేశారు. సూరత్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవంగా గెలిచారని, ఇండోర్ కాంగ్రెస్ అభ్యర్థి పార్టీకి రాజీనామా చేసి బీజేపీకి మద్దతిచ్చారని తెలిపారు. బీజేపీ పట్ల ప్రజలకున్న ప్రేమ అటువంటిదని చెప్పారు. కాంగ్రెస్ మాత్రం బీజేపీతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అటోందని, గతంలో కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా 20 సార్లు నెగ్గినప్పుడు ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందా? అని రాజ్‌నాథ్ ప్రశ్నించారు. కాగా, మధ్యప్రదేశ్‌లో నాలుగు విడతలుగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. మొదటి రెండు దశలు ఏప్రిల్ 19, 26 తేదీల్లో జరిగాయి. మధ్యప్రదేశ్‌లో 29 లోక్‌సభ స్థానాలు ఉండగా, 2019లో బీజేపీ 28 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక సీటు దక్కించుకుంది.

## ఎన్నికల వేళ ఊహించని రీతిలో ఇరుకునపడ్డ బీజేపీ..!

**మొదటిపేజీ తరువాయి..**
రేవంత్ సక్సెస్ అయ్యారు. ఈ అంశంతో బీజేపీకి జరుగుతున్న డ్యామేజ్‌ను ఆ పార్టీ పెద్దలు అంచనా వేశారు. తెలంగాణలో ఈసారి డబుల్ డిజిట్‌లో సీట్లను సాధించాలని పెట్టుకున్న లక్ష్యం రిజర్వేషన్ విషయంతో చేజారిపోయే ప్రమాదం ఉన్నదని భావించిన బీజేపీ.. నష్ట నివారణ చర్యల్లో భాగంగా ఆర్ఎస్ఎస్ చీఫ్‌ను రంగంలోకి దించి ఆయనతోనే స్పష్టమైన స్టేట్‌మెంట్ ఇప్పించిందనేది జనరల్ టాక్.

### బీజేపీకి కొరకరాని కొయ్యగా రిజర్వేషన్ల అంశం

రిజర్వేషన్‌పై బీజేపీ చేస్తున్న కామెంట్లతో తెలంగాణ మాదిరిగానే ఇతర రాష్ట్రాల్లోనూ ఆందోళనకర పరిస్థితులు కనిపించడంతో దీన్ని విస్తృతంగా ప్రస్తావించి జనంలో చర్చ జరిగేలా చూడాలని ఏఐసీసీ నుంచి అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఏఐసీసీ సీనియర్ నేతలు జైరామ్ రమేశ్ సహా పలువురు రంగంలోకి దిగారు. ప్రధాని మోడీ రాజస్థాన్‌లో రిజర్వేషన్‌లపైనా, సంపన్నుల సంపదను ముస్లింలకు పంచుతుందంటూ కాంగ్రెస్‌పై చేసిన విమర్శలపైనా కేంద్ర ఎన్నికల సంఘానికి ఏఐసీసీ నేతలు ఫిర్యాదు కూడా చేశారు. మూడోసారి పవర్‌లోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తున్న బీజేపీకి రిజర్వేషన్ల అంశం కొరకరాని కొయ్యగా తయారైంది.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను పెంచుతామని బీజేపీ ప్రకటించగలదా..? అని సీఎం రేవంత్ లేవనెత్తిన ప్రశ్నకు ఇప్పుడు తెలంగాణ కమలనాథులు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. రానున్న రోజుల్లో ఇది ఏ షేప్ తీసుకుంటుందో.. బీజేపీకి ఏ మేరకు డ్యామేజ్ చేస్తుందో.. అన్న దానిపై రాజకీయ చర్చలు మొదలయ్యాయి. ఓబీసీ రిజర్వేషన్ల కోసం జరిగిన ఉద్యమం, మండల్ కమిషన్ సిఫారసులపై ఆర్ఎస్ఎస్ స్పందన, అప్పట్లో వ్యతిరేకించిన తీరు.. ఇవన్నీ ప్రస్తుతం తెరమీదకు వచ్చాయి. దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం నాటి ఓబీసీ రిజర్వేషన్ అంశం ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య వాడివేడి చర్చకు దారితీసింది.

## టెన్త్ ఫలితాలు విడుదల

**మొదటిపేజీ తరువాయి..**
విద్యార్థుల్లో 49.73 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వీరిలో బాలురు 47.40 శాతం, బాలికలు 54.14 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్‌లో కూడా బాలురు కంటే బాలికలు 6.74 శాతం అధికంగా ఉత్తీర్ణత పొందారు. ఈ సంవత్సరం 3927 పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత నమోదైంది. కేవలం 6 పాఠశాలల్లో మాత్రమే జీరో పాస్ పర్సెంటైల్ నమోదైంది.ఈ ఏడాది టెన్త్ వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించారు. వీటికి 5,08, 385 విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,57,952 మంది బాలురు, 2,50,433 మంది బాలికలు ఉన్నారు. ఇకపోతే టెన్త్ ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కొనసాగనుంది. ఫెయిలైన విద్యార్థులు సంబంధిత పాఠశాలల్లో మే 16వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు 15 రోజుల పాటు అవకాశం కల్పించారు. రీకౌంటింగ్‌కు రూ. 500, రీవెరిఫికేషన్‌కు రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది.

## పదేళ్ల పాలనలో అన్నీ అవినీతి, అక్రమాలు

మొదటిపేజీ తరువాయి..
కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందన్నారు. తాము వచ్చిన మూడు నెలల్లోనే రైతులకు ఇన్సూరెన్స్ కట్టించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల మెస్ బిల్లులు కట్టకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకునే జీతాలు ఇస్తున్నామన్నారు. సిగ్గులేకుండా కరెంటు పోతుందని మాజీ ముఖ్యమంత్రి తన స్థాయిని మర్చిపోయి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను బండకేసి బాది ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారన్నారు. రామచంద్రస్వామి సన్నిధిలో పేదలకు ఇళ్ళు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఐదు వేలు ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇంటికి ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ దేశ సంపదను వారికి అనుకూలంగా ఉన్న వారికి దోచిపెడుతు న్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ చేతులు కలిపి దేశాన్ని దోపిడీ చేయాలని చూస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భట్టి విక్రమార్క కోరారు.

## రాష్ట్రంపై నిప్పులు కక్కుతున్న భానుడు

**మొదటిపేజీ తరువాయి..**
చింతకానిలో 45.1, వనపర్తి జిల్లా పాన్గల్‌లో 45.1, జగిత్యాల జిల్లా వెల్గటూరులో 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్‌ను జారీ చేసిం ది. మహబూబాబాద్, నిజామాబాద్ సహా పలు జిల్లాల్లో 44.9 డిగ్రీల ఎండ తీవ్రత కొనసాగింది. ఖమ్మం, ములుగు జిల్లాల్లో వడగాలులు వీచినట్టు అధికారులు తెలిపారు. మంగళవారం కూడా ఉష్ణోగ్రతల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది.

దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు తెలంగాణలో నమోదవుతున్నాయి. సోమవారం ఏడు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలు, మరో 26 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిరుడు ఏప్రిల్‌తో పోలిస్తే 4.5 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. గత ఏప్రిల్ 29న రాష్ట్ర సగటు అత్యధిక ఉష్ణోగ్రత 40.9 డిగ్రీలుగా రికార్డయింది. నిరుడు 11 జిల్లాల్లో 35 డిగ్రీలలోపు, 22 జిల్లాల్లో 35 నుంచి 40 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరికొంత పెరిగే అవకాశం ఉంటుందని, వృద్ధులు, పిల్లలు, వీధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## జూబ్లీహిల్స్ రోడ్డు ప్రమాదం కేసు

### మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్‌కు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్,ఏప్రిల్30(వెలుతురు):** జూబ్లీహిల్స్ రోడ్డు ప్రమాదం కేసులో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. రాహిల్‌ను రెండు వారాల వాటు అరెస్టు చేయకుండా ధర్మాసనం స్టే విధించింది. గతంలో రాహిల్‌కు హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సవాల్ చేస్తూ జూబ్లీహిల్స్ పోలీసులు అపీల్‌కు వెళ్లారు. ఈరోజు (మంగళవారం) పోలీసుల పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. రాహిల్ తరపు న్యాయవాది కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండు వారాల పాటు రాహిల్‌ను అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కాగా.. రెండేళ్ల క్రితం జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ చిన్నారి మృతి చెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. కారుపై స్టిక్కర్ ఆధారంగా మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు చెందినదిగా గుర్తించిన పోలీసులు.. ప్రమాద సమయంలో కారులో షకీల్ కొడుకు రాహిల్, స్నేహితులు ఆఫ్నాన్, మాజ్ ఉన్నట్లు నిర్ధారించారు. అయితే అనూహ్యంగా కారు తానే నడిపాను అంటూ ఆఫ్నాన్ అనే యువకుడు పోలీసులకు లొంగిపోయాడు. అయితే గతంలో రాహిల్‌ను తప్పించేందుకు కొందరు పోలీసులు ఉన్నతాధికారులు ప్రయత్నం చేసినట్లు కూడా సమాచారం.మరోసారి ఈ కేసును రిఓపెన్ చేసిన పోలీసులు.. బాధితుల నుంచి మళ్లీ వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా ఉన్న రాహిల్‌ను ఏప్రిల్ 8న పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిపై నిందితుడు హైకోర్టును ఆశ్రయించగా.. రాహిల్‌ను ఈనెల 18 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో బెయిల్ రావడంతో రాహిల్ చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. అయితే రాహిల్‌కు బెయిల్ ఇవ్వడంపై పోలీసులు హైకోర్టులో అపీల్‌కు వెళ్లగా.. మరో రెండు వారాల పాటు రాహిల్‌ను అరెస్ట్ చేయవద్దంటూ న్యాయస్థానం మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది.

## రాముడిపేరుతో బిజెపి రాజకీయం

### రాముడు అందరివాడు : రేగొండ జనజాతరలో రేవంత్ రెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్30(వెలుతురు):** రాముడి పేరు చెప్పి బీజేపీ ఓట్లు అడుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేవుడిపేరుతో రాజకీయం చేయడం తగదన్నారు. దేవుడు అందరివ ఆదని, బిజెపి మాత్రం రాజకీయాలకు వాడుకుటంఉందని అన్నారు. తెలంగాణకు మోదీ గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు. సీతారాముల కళ్యాణం చేసిన తర్వాత అక్షింతలు ఇస్తామని.. కానీ కల్యాణం జరగకముందే బీజేపీ నేతలు ఇక్కడ అక్షింతలు పంచారని చెప్పారు. రాముడిని బీజేపీ అవమానించిందని మండిపడ్డారు. తామంతా రాముని భక్తులమేనని స్పష్టం చేశారు. తమకంటే గొప్ప హిందువులు ఉన్నారా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రేగొండ జనజాతర భారీ బహిరంగ సభలో బీఆర్ఎస్, బీజేపీలపై రేవంత్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

# పట్టభద్రుల ఏమ్మెల్సీ అభ్యర్థిగా పల్లె రవి కుమార్‌కు

# బీఆర్ఎస్ అవకాశం ఇవ్వాలి..! ఎందుకంటే..?

**- పల్లె రవి కుమార్ అత్యంత సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఓ మట్టి మనిషి..! చైతన్యవంతమైన వారసత్వాన్ని అందిపుచ్చుకున్న నేపథ్యం ఆయన సొంతం...**



**నల్లగొండ వెలుతురు ఏప్రిల్ 30:**

- ప్రజా పోరాటాలకు కేంద్రమైన ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మునుగోడు ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తి ఆయన. కమ్యూనిస్టు కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన పల్లె రవి కుమార్... విద్యార్థి దశ నుంచే సమాజ శ్రేయస్సు కోసం తపించి... అంతరాలు లేని సమాజం దిశగా అడుగులు వేస్తూ వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయలేదు... ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టుకోలేదు. దశాబ్దాల కాలం పాటు రాజీలేని పోరాటం చేస్తూనే ఉన్నారు.
- పల్లె రవి కుమార్ తండ్రి పల్లె లింగయ్య సిపిఐ నుంచి సర్పంచిగా పనిచేశారు.
- 1995లో జర్నలిస్ట్‌గా ప్రస్థానం ప్రారంభించిన తొలినాళ్లలోనే... అన్యాయం, అవినీతి, వివక్షకు వ్యతిరేకంగా తన గళాన్ని వినిపించారు.
- ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ రక్కసిపై సమరశంఖం పూరించారు. నీళ్ల కోసం తల్లడిల్లిన ఈ ప్రాంత ప్రజల బాధలు, కష్టాలను కళ్లారా చూశారు.
- ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష, భావజాలవ్యాప్తి కోసం కృషి చేసిన బుద్ధిజీవులలో ఒకరిగా పల్లె రవి కుమార్ ఉన్నారు. 2001లో తెరాస ఏర్పాటును స్వాగతిస్తూ... ఉద్యమ నేత కేసీఆర్ కు బాసటగా నిలిచారు.
- ప్రత్యేక తెలంగాణ నినాదం మార్మోగేలా 2006లోనే చండూరు వేదికగా వేలాది మందితో భారీ బహిరంగ సభను తలపెట్టారు. ఈ సభ కోసం జెండా, అజెండా, సిద్ధాంతం, రాద్ధాంతాలను పక్కనపెట్టి అన్నిపార్టీల ముఖ్య నేతలను ( ప్రజాయుద్ధ నౌక గద్దర్, కాంగ్రెస్ నుంచి పీజేఆర్, మధుయాష్కీ గౌడ్, టీఆర్ఎస్ నుంచి చెరుకు సుధాకర్, బీజేపీ నుంచి లక్ష్మణ్, టీడీపీ నుంచి గుత్తా సుఖేందర్ రెడ్డి, సీపీఐ నుంచి ఉజ్జయిని రత్నాకర్ ) రప్పించారు. ఈ వేదిక సాక్షిగా ఫ్లోరైడ్ రక్కసిపై పోరాటం, ప్రత్యేక తెలంగాణ అవశ్యకతపై తన వాణిని వినిపించారు.
- తీవ్రమైన నిర్బంధం, ఆంక్షలు అమలవుతున్న వేళ కూడా...'చండూరు' సభతో నాటి సమైక్యపాలకులకు బలమైన సందేశాన్ని వినిపించారు.
- మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగంగా రాష్ట్రంలోని జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకొచ్చి మహోత్తర పోరాటంలో అగ్రభాగాన ఉన్నారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ .... కర్ణాటక సరిహద్దు నుంచి ఖమ్మం ఖిల్లా వరకు పల్లె రవి కుమార్ అంటే తెలియని వారు ఉండరు.
- కరుడుగట్టిన తెలంగాణవాదిగా పల్లె రవి కుమార్ కు గుర్తింపు ఉంది. ఉద్యోగులతోనూ మంచి సంబంధాలు ఉన్నాయి. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులతో కలిసి ఆయన పోరాటాలు చేశారు. హైదరాబాద్ లోని ఉస్మానియా వర్సిటీ, నిజాం కాలేజీ కేంద్రంగా జరిగిన అనేక పోరాటాల్లోనూ పాల్గొన్నారు. జర్నలిస్టు సంఘ ప్రతినిధిగా వారికి భరోసా కల్పించారు.
- తెలంగాణ జర్నలిస్టు ఫోరం(టీజెఏఫ్ ) ఏర్పాటులో కీలకంగా ఉన్న రవికుమార్.. అన్ని పార్టీల నేతలు ఉద్యమంలోకి వచ్చేలా కృషి చేసి విజయం సాధించారు. తెలంగాణ ఉద్యమంలో మైలురాయిగా నిలిచిపోయిన మిలియన్ మార్చ్, సాగరహారం, సకల జనుల సమ్మెలో జర్నలిస్టు నేతగా ముందు వరుసలో నిలిచారు.
- మూడు దశాబ్దాల చరిత్ర చూస్తే.... ఒక్క తెలంగాణ ఉద్యమమే కాదు.. ఎన్నో సామాజిక ఉద్యమాలకు పల్లె రవి కుమార్ బాసటగా నిలిచారు. అది పూలే సిద్ధాంతమైనా, అంబేడ్కర్ వాదమైనా... విప్లవోద్యమ సిద్ధాంతమైనా తన స్టాండ్ ను స్పష్టంగా వినిపించారు.
- రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ నుంచి మునుగోడు అసెంబ్లీ టికెట్ ఆశించినప్పటికీ దక్కలేదు. తాజాగా జరుగుతున్న ఎంపీ ఎన్నికల్లోనూ భువనగిరి టికెట్ ను ఆశించినప్పటికీ ఛాన్స్ రాలేదు.
- ఇక ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నిక జరుగుతున్న ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలో వామపక్ష భావజాలం ఎక్కువ. తెలంగాణ చరిత్రను చూసినా... ఈ మూడు జిల్లాలు అగ్రస్థానంలోనే ఉన్నాయి. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుంచి నేటి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఈ ప్రాంత బిడ్డలు ఎంతో చైతన్యవంతమైన స్ఫూర్తిని చాటారు. స్వయంగా పల్లె రవి కుమార్ కుటుంబానికి సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న చరిత్ర ఉంది.
- ఈ మూడు జిల్లాల్లోనూ మంచి మానవ సంబంధాలు కలిగిన వ్యక్తి పల్లె రవి కుమార్. ఈ విషయంలో మాత్రం...ఏ అభ్యర్థి కూడా సరిరారు. ప్రతి పట్టణంలోనూ మరియు మెజార్టీ గ్రామాల్లోనూ ఆయనకంటూ ఓ గుర్తింపు ఉంది.
- ఈ మూడు జిల్లాల్లో సామాజిక స్పృహ చాలా ఎక్కువ. బీసీల ఓట్లు అత్యధికంగా ఉంటాయి. గౌడ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావటం పల్లె రవి కుమార్ కు మరో కలిసి వచ్చే అంశం. ఈ మూడు జిల్లాల పరిధిలోని గౌడ సామాజిక వర్గం ఓట్లు భారీగా ఉన్నాయి. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో ఆ సామాజికవర్గం ఓట్లు బీఆర్ఎస్ కలిసి వచ్చే అవకాశం ఉంటుంది. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు పార్టీ తరపున స్పష్టమైన సందేశాన్ని పంపినట్లు అవుతుంది.
- ప్రజాక్షేత్రంలో తను నమ్మిన సిద్ధాంతం, విలువలను ఏ నాడు కూడా విస్మరించకుండా ముందుకు సాగారు పల్లె రవి కుమార్. అన్యాయం ఎక్కడ ఉంటే... అక్కడ నిలబడ్డారు. ప్రజల తరపున గొంతుకగా మారారు. ఏనాడు పదవుల కోసం ఆశపడలేదు. ఆస్తులు, అంతస్తులు, ఐశ్వర్యాలను ఏనాడు కోరుకోలేదు.
- నాటి నుంచి నేటి వరకు కూడా ఆయన ఎదుగుదలను ఓర్వలేని కొన్ని శక్తులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా 'అభిమన్యుడిలా' ఎదుర్కొంటూనే గమ్యంవైపు అడుగులు వేశారు తప్ప...వెనుదిరిగి చూడలేదు. కళ్లముందే ఎన్నో అవకాశాలు చేజారిపోయిన... ఆస్తులు కోల్పోయిన... ఆయన ఏనాడు నిరాశ చెందలేదు.
- కుల, మత భేదాలకు ఆస్కారం లేకుండా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ భరోసాగా నిలిచారు...నిలుస్తూనే వస్తున్నారు. వివాదరహితుడిగా, సౌమ్యుడిగా, ఉదారవాదిగా పల్లె రవి కుమార్ కు మంచి పేరుంది. ఉద్యమ స్ఫూర్తితో పని చేసే వ్యక్తి అనే సందేశం కూడా పట్టభద్రుల్లోకి వెళ్తుంది.
- పల్లె రవి కుమార్‌కు టికెట్ ఇవ్వటం అంటే...మరో ఉద్యమకారుడికి అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. ఇది ఉద్యమ పార్టీ అయిన బీఆర్ఎస్ కు లాభం చేకూర్చే మరో అంశం.
- పేదరికం నుంచి వచ్చినా.... జర్నలిజంలో పీజీ(పోస్ట్ గ్రాడ్యుయేషన్ ) పూర్తి చేశారు పల్లె రవి కుమార్. విషయావగాహన ఉన్న వ్యక్తి. జర్నలిస్టుగా వివిధ దినపత్రికల్లో సుదీర్ఘకాలం పనిచేశారు. ప్రజా ఉద్యమాలు, తెలంగాణ ఉద్యమానికి బలం చేకూర్చేలా అనేక వ్యాసాలు, సంపాదకీయాలను రాశారు. ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన ఓ నిప్పు రవ్వగా నిలిచారు పల్లె రవి.
- పీపుల్స్ ఫౌండేషన్ పేరుతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
- వర్తమాన రాజకీయ వ్యవస్థలో పల్లె రవి కుమార్.. శత్రువులు లేని ఓ అజాత శత్రువు. కేవలం పార్టీ మాత్రమే కాదు... ఎన్నో వ్యవస్థలు ఆయన కోసం పని చేసే అవకాశం కూడా ఉంటుంది. ఇవన్నీ అదనంగా లాభం చేకూర్చే అంశం.
- ఇన్ని అర్హతలు, ఇంత అనుభవం ఉన్న వ్యక్తి పల్లె రవి కుమార్ కు బిఆర్ఎస్ పార్టీ అవకాశం ఇస్తే... మరోసారి ఇక్కడ విజయం అందుకోవటం పెద్ద విషయమేమి కాదు. ఫైనల్ గా చెప్పాలంటే... సరైన అభ్యర్థి ఉన్నాడు... కానీ తీసుకోవాల్సింది సరైన నిర్ణయమే...!



## బొప్పాపూర్‌లో బండి సంజయ్ ఎన్నికల ప్రచారం

**ఎల్లారెడ్డిపేట మండలం వెలుతురు ఏప్రిల్ 30:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మంగళవారం రోజున సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో కొద్దిసేపు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మధ్యాహ్నం వేములవాడ విచ్చేసిన బండి సంజయ్ నియోజకవర్గ నేతలతో సమావేశం అనంతరం ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల్లో పర్యటించారు. ముస్తాబాద్, లింగన్నపేట, మొయినికుంట పట్నాలు, మల్లారెడ్డిపేట గ్రామాల్లో కార్యకర్తలను కలిశారు.



స్థానిక ఆలయాలను సందర్శించారు. ఎల్లమ్మ పట్నాల జాతరలో పాల్గొన్నారు. తిరిగి సిరిసిల్ల వస్తుండగా బొప్పాపూర్ వద్ద 'ఇంటింటికీ బీజేపీ' పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎదురయ్యారు. దీంతో బండి సంజయ్ సైతం వారితో కొద్దిసేపు ఇంటింటికీ తిరిగి బీజేపీకి ఓటేయాలని అభ్యర్థించారు. 5 ఏళ్లలో తాను చేసిన అభివృద్ధితోపాటు ప్రజల పక్షాన చేసిన పోరాటాలతో రూపొందించిన బ్రోచర్లను, జాతీయ ఎన్నికల మేనిఫెస్టోను ఇంటింటికీ పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సంజయ్ తో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు. అంతకుముందు మల్లారెడ్డిపేట పేట్ గ్రామంలో తన వద్ద సహాయకుడు గా (అటెండర్) పనిచేస్తున్న హరీష్ నివాసానికి వెళ్లారు. బండి సంజయ్ తమ ఇంటికి రావడంతో వారంతా ఆనందంతో తబ్బిబ్బయ్యారు. వారి కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న బండి సంజయ్ అక్కడున్న వాళ్లందరితో ఫోటోలు దిగారు. సంజయ్ తమ ఇంటికి రావడం చాలా సంతోషంగా ఉందని హరీష్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.



## రేవంతన్నా... నా గుండుతో నీకేం పని?

**నేను చేసిన పోరాటాలు, కరీంనగర్ కు చేసిన అభివృద్ధి నీకు కన్పించడం లేదా?**

**ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మిగిలేది గుండు సున్నాయే**

**6 గ్యారంటీల అమలు గాడిద గుడ్డు...గుండు సున్నా...**

**దమ్ముంటే ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదో చెప్పాలి**

**మీ లెక్క.. తెలంగాణ పేరెత్తితో తుపాకీతో కాలుస్తానని అనలే**

**ఢిల్లీలో టియర్ గ్యాస్, వాటర్ క్యాన్ వదిలినా తెలంగాణ కోసం గర్జించిన**

**జమ్మికుంటలో సీఎం సభ అట్టర్ ఫ్లాప్....**

**ఆ ఆక్రోశంతోనే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు..**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇచ్చిన బండి సంజయ్**

**సిరిసిల్ల వెలుతురు ఏప్రిల్ 30:** "రేవంతన్నా... నేను 6 గ్యారంటీల సంగతేమైందని అడిగితే... గుండు, అరగుండ అంటూ హేళనగా మాట్లాడతవా? 5 ఏళ్లలో నేను చేసిన పోరాటాలు, కరీంనగర్ అభివృద్ధికి తెచ్చిన నిధులు నీ కళ్లకు కన్పించడం లేదా?"అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. సీఎం హోదాలో రేవంత్ రెడ్డి వాడుతున్న భాషను చూసి జనం అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. "మీరెన్ని డ్రామాలాడినా, ఎంతగా హేళన చేసినా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ వచ్చే సీట్లు గుండు సున్నా"అని ఎద్దేవా చేశారు. కొద్దిసేపటి క్రితం సిరిసిల్ల పట్టణానికి విచ్చేసిన బండి సంజయ్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జమ్మికుంటలో నిర్వహించిన సీఎం బహిరంగ సభ అట్టర్ ఫ్లాఫ్ అయ్యిందని, ప్రజలు కాంగ్రెస్ ను తిరస్కరిస్తున్నారనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో రేవంత్ సహా కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతూ అసభ్య పదజాలంతో తిడుతూ ప్రజల దృష్టిలో మరింత చులకన అవుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే...

జమ్మికుంటలో సీఎం రేవంత్ రెడ్డి అట్టర్ ఫ్లాప్. జనం లేక వెలవెలపోయింది. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న నిరాసక్తతకు, తిరస్కరణకు నిదర్శనమిది. జమ్మికుంట సభలో సీఎం చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయి. ఆయన ఉపయోగిస్తున్న భాష జుగుప్సాకరం. సీఎం హోదాలో ఉంటూ దిగజారి మాట్లాడటం సిగ్గు చేటు. మేధావి వర్గం, సామాన్య ప్రజలు సీఎం మాటలపై చర్చ జరుగుతోంది.

సీఎంకు నా గుండుతో పనేంది? నాది అరగుండా? గుండా? అనేది నీకెందుకు? గాడిద గుడ్డు, అరగుండు, గుండు సున్నా అంటూ వ్యక్తిగతంగా కించపర్చడం సిగ్గు చేటు. తెలంగాణలో నేను చేసిన పోరాటాలు, కరీంనగర్ లో నేను చేసిన పోరాటాలు కన్పించడం లేదా? నా గుండు మాత్రమే నీకు కన్పిస్తుందా?

నువ్వెంత హేళన చేసినా పట్టించుకోను. ఆరు గ్యారంటీల సంగతి చెప్పు. వంద రోజుల్లో మహిళల అకౌంట్లో ప్రతినెలా రూ.2500 లు ఇస్తానన్నవ్. ఏమిచ్చినవ్. గాడిద గుడ్డు, గుండు సున్నా. రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తానన్నవ్... ఏమిచ్చినవ్? గాడిద గుడ్డు, గుండు సున్నా తప్ప? వడ్లకు బోనస్ ఇస్తానన్నవ్? తులం బంగారం ఇస్తానన్నవ్? విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా ఇస్తానన్నవ్. వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తానన్నవ్? ఏమిచ్చినవ్.. గాడిద గుడ్డు.. గుండు సున్నా... ఎన్నికల్లో మీ పార్టీకి వచ్చేది గుండు సున్నా...

మీకు దమ్ముంటే 6 గ్యారంటీలపై చర్చించు. వాటిని ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు వివరించు.. ఇప్పటికే హామీలను అమలు చేయకపోవడంతో జనం తిరగబడుతున్నా కాంగ్రెస్ నేతలకు బుద్ధి రావడం లేదు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా ప్రజలకు తెలియదు. ఆయన ఏం మాట్లాడుతున్నరో ఆయనకే అర్థం కావడం లేదు...

మేం శ్రీరాముడి గురించి మాట్లాడుతుంటే.. దేవుడి పేరు చెప్పుకోవడం తప్ప బీజేపీ చేసిందేమీ లేదన్న రేవంత్ రెడ్డికి.. దేవుడి మీద ఒట్టేసి రుణమాఫీ చేస్తానంటున్నడు. చివరకు ఆయనకు దేవుడే దిక్కయ్యిండు.. మేం పక్కా రాముడి వారసులం. బరాబర్ మాట్లాడతాం. కాంగ్రెస్ ది ద్వంద్వ విధానం. మైనారిటీ డిక్లరేషన్ పేరుతో ఒక వర్గం ఓట్లు దండుకుంటున్నరు.



మీ లెక్క తెలంగాణ ఉద్యమం చేస్తానంటే తుపాకీతో కాల్చేస్తానని నేను అనలే... ఢిల్లీలో టియర్ గ్యాస్, వాటర్ వదిలినా వెనుకంజ వేయకుండా జై తెలంగాణ అని గర్జించి గాండ్రించిన నాయకుడిని నేను. ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలినా తెలంగాణలో అత్యధిక స్థానాలు బీజేపీ గెలవడం తథ్యం. కరీంనగర్ లో భారీ మెజారిటీ ఖయాం.



# కార్యకర్తలే మా బలం..బలగం

## కార్యకర్తలు లేకుంటే నాయకులు లేరు

## కష్టపడి పని చేద్దాం రాగిడి లక్ష్మారెడ్డి గెలిపించుకుందాం.

**మేడిపల్లి వెలుతురు:** ఈరోజు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసిన బొడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ ముఖ్య నాయకులు,ఈ సంధర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపించుకుందామని కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని ఈ ఎన్నికల్లో మోసపూరిపార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పేలా గత పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను బూత్ స్థాయిలో కార్యకర్తలందరు ప్రజలకి వివరించాలని బిఆర్ఎస్ పార్టీ మాత్రమే తెలంగాణ రాష్ట్రానికి రక్షణ అని. త్వరలో మళ్ళీ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో కీలకంగా మారడం ఖాయమని అన్నారు.

# పది ఫలితాలలో శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల ప్రభంజనం...

**మేడిపల్లి, వెలుతురు:** ఉప్పల్ బస్సు డిపో సమీపంలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి 10వ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు.పదవతరగతి ఫలితాల్లో 19 మంది విద్యార్థులు 10/10 జి.పి.ఎ సాధించారు.అలాగే 9.8 జి.పి.ఎ 30 మంది విద్యార్థులకు,9.7జి.పి.ఎ 16 మంది విద్యార్థులకు,9.5జి.పి.ఎ 21మంది విద్యార్థులకు,9.3 జి.పి.ఎ14 మంది విద్యార్థులకు,9.2 జి.పి.ఎ 12 మంది విద్యార్థులకు,9.0 జి.పి.ఎ13 మంది విద్యార్థులకు పైగా వచ్చినట్లు పాఠశాల




యాజమాన్యం తెలిపారు.మొత్తానికి 125 మంది విద్యార్థులు 9.0 జి.పి.ఎ పైగా ఫలితాన్ని సాధించి సత్తా చాటారు.శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు సామ అశోక్ రెడ్డి ఈ సందర్భంగా విద్యార్థులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

## జిల్లా ప్రధాన కార్యదర్శి కోరని బాల్ రాజ్

**రాజేంద్రనగర్ (వెలుతురు) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని హస్తం పేదల నేస్తం అని జిల్లా ప్రధాన కార్యదర్శి కోరని బాల్ రాజ్ అన్నారు. శివరాం పల్లి



గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్ ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కోరని బాల్ రాజ్, రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒక్క ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామములో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి గడ్డం రంజిత్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ మేరకు కోరని బాలరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను అమ్మి ప్రైవేటు అంబాని అదానిలకు కట్టబెడుతుందని అన్నారు.కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేస్తేనే దేశ ప్రజలకు రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు.ఈ ప్రచారంలో మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్,ఎర్ర బొడ కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్,భరత్ రెడ్డి,సాయి ముదిరాజ్, బుద్వేల్ గ్రామ ప్రసిడెంట్ కోరని శ్యామ్ పెండ్యాల శ్రీధర్, సి.హెచ్.అమర్నాథ్, కోరని నరేందర్,కోరని పాండు,మహిళ నాయకురాలు ఉమామహేశ్వరి,గుంటి ఝాన్సీ,ఇతర కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు..

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన బిజెపి నాయకులు..

**శేర్లింగంపల్లి, వెలుతురు:** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన యాదయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై సోమవారం రాత్రి తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మంగళవారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి యాదయ్య భౌతికాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుతూ బిజెపి డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, నీలం సంతోష్ లతో కలిసి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు.



# సీఎం సభను విజయవంతం చేయాలి..

## కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్‌పల్లి, వెలుతురు:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాన్ని ఉధృతం చేసింది. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కూకట్ పల్లి ఇన్చార్జి బండి రమేష్ ఇప్పటికె నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం, పాదయాత్ర, కరపత్రాలు పంపిణీ, ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించడం వంటి కార్యక్రమాలు చేయడం ద్వారా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎలాగైనా విజయం సాధించాలనే గట్టి పట్టుదలతో కాంగ్రెస్ పార్టీ నేడు పిసిసి అధ్యక్షుడు సీఎం రేవంత్ రెడ్డిని కూకట్ పల్లికి రప్పిస్తోంది.

ఈ నేపథ్యంలో సభను విజయవంతం చేసేందుకు బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం బాలనగర్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం 5 గంటలకు మూసాపేట నల్ల పోచమ్మ టెంపుల్ (జాతీయ రహదారి) వద్దకు చేరుకుని అక్కడ నుంచి మున్సిపల్ కార్యాలయం దగ్గరలో ఉన్న చిత్తారమ్మ టెంపుల్ వరకు రోడ్ షో నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లో సీఎం




ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ళు, ఎన్ ఎస్ యు ఐ, సీనియర్ నాయకులు అభిమానులు హాజరై సీఎం సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కెపిహెచ్బిలో గడపగడపకు ప్రచారం..

# కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపుకు శ్రీకారం :బండి రమేష్..

## ప్రచారంలో దూసుకుపోతున్న కేపిహెచ్బి డివిజన్ కాంగ్రెస్ నాయకులు

**కూకట్‌పల్లి, వెలుతురు:** కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు ఆధ్వర్యంలో టిపిసిసి సెక్రెటరీ కెపిహెచ్బి డివిజన్ ఇంచార్జ్ గాలి బాలాజీ పర్యవేక్షణలో సోమవారం రమ్య గ్రౌండ్ నుంచి ఎల్ఐజి మరియు ఎమ్ఐజి ప్లాట్స్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు భారీ స్థాయిలో పాదయాత్ర చేపట్టారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్ళు ఉత్సాహంతో గడపగడపకు తిరిగి మహిళలకు బొట్లు పెట్టి మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి భారీగా చేరికలు జరిగాయి. యువ నాయకులు రాజేష్, సుబ్బు వారి మిత్ర బృందం సుమారు 50 మంది యువకులు కొప్పిశెట్టి దినేష్



కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గంధం రాజు ఆధ్వర్యంలో గంధం బాలకృష్ణ, తన మిత్ర బృందంతో సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని బండి రమేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ.బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రజిత, వనజ, సంధ్య, గంధం మల్లీ, పిఆర్ నాయుడు, సోనీ, సరోజ, దుర్గా, కెపిహెచ్బి డివిజన్ కాంగ్రెస్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక జహంగీర్‌ను గెలిపించాలి

## CPM మండలం కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు

## మంచాల మండలం లోయపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం

**వెలుతురు దినపత్రిక, మంచాల:** దేశంలో మతోన్మాద BJP పూర్తిగా ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవాలంబిస్తుంది కార్పొరేట్ పెట్టుబడి దారులకు లాభం చేకూరుస్తూ వాళ్లకు వేల కోట్లు రాయితీలు ఇస్తుంది అన్నారు BJP మూడవ సారి అధికారం లోకి రావడం కోసం మతం ను ఉపయోగించుకొని మత రాజకీయాలు చేస్తోంది అన్నారు ఎన్నికల బండ్ల పేరుతొ లక్షల కోట్లు BJP వెనకేసుంది అన్నారు ప్రతి పక్ష నాయకులను ED, CBI పేరుతొ భయపెట్టి BJP పార్టీలలోకి జాయిన్ చేసుకొంటుంది అన్నారు పార్లమెంట్‌లో ప్రజల తరుపున ప్రజా ప్రయోజనాల కోసం మాట్లాడే వ్యక్తుల కన్న లక్షల కోట్లు పెట్టి ఎన్నికల్లో నిలబడి గెలిచాక వారి పెట్టుబడులను విస్తరణ చేసుకోవడం లాభాలు చేకూర్చుకునే పనిలో ఉన్నారు.

కాబట్టి నికరంగా ప్రజల కోసం పని చేసే CPM పార్టీ అభ్యర్థి md జహంగీర్ గారికి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు



ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శులు ముక్కం వెంకటేష్, సిద్దగోని మహేష్ నాయకులు జంగయ్య, గంపల్లి రాజు, రవన్న, లింగం, శేఖర్, శ్రీకాంత్, కిరణ్, చందు పాషా,సురేష్, రాజేష్, రాజు బన్నీ తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయండి...

## మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మద్దతుగా పీర్జాదిగూడలో ప్రచారం...

**మేడిపల్లి వెలుతురు:** ఈరోజు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 40 ఫీట్ రోడ్‌లో గల మల్లన్న స్వామి గుడి దగ్గర నుండి మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపుకై 10,11,12,13, 21,22డివిజన్‌లలో ప్రచారం నిర్వహించడం జరిగింది.

తుంగతుర్తి రవి మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కొరకు పనిచేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం ద్వారా అభివృద్ధి కి బాటలు వేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,కార్పొరేటర్లు అమర్ సింగ్,బచ్చ రాజు, బీంరెడ్డి నవీన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, జంగాచారీ,అయిలేష్ యాదవ్, రంజిత్ రెడ్డి,

భాస్కర్,నాదం గౌడ్,రాజ రాజు,కవిడె కుమార్, వేణుగోపాల్ రెడ్డి, బండి శ్రీ రాములు,సుదర్శన్ రెడ్డి,ప్రదీప్, మహేష్ చారీ,సోమయ్య, రంగన్న గౌడ్, చింతల నర్సింహా రెడ్డి, సక్రు నాయక్,రవీందర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, రవి యాదవ్,మహేష్, కపిల్,మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్, ఎన్ ఎన్ కే దుర్గా, అరుణ,దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్ అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయం..

## - వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్‌పల్లి, వెలుతురు:**
మల్కాజిగిరి పార్లమెంట్‌లో ఈటల రాజేందర్ అత్యధిక మెజారిటీతో గెలుస్తారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిజాంపేట్ భవ్యాస్ అపార్టుమెంట్ నుండి ప్రారంభమైన బీజేపీ భారీ రోడ్ షోలో వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ రోడ్ షో కి ముఖ్య



అతిథిగా బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు మాట్లాడుతూ జనసందోహంతో నిజాంపేట్ వీధులన్నీ జనసంద్రంగా నిండిపోయాయని అన్నారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అన్ని చోట్ల విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రోడ్ షోను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ రోడ్ షోలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం...

## టీటీడి బోర్డు సభ్యులు గడ్డం సీతరంజిత్ రెడ్డి...

**వికారాబాద్ జిల్లాప్రతినిధి (ప్రతినిధి వెలుతురున్యూస్):**
బాటసారుల,ప్రయాణికులు,ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు టీటీడి బోర్డు సభ్యులు గడ్డం సీతరంజిత్ రెడ్డి అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం మైతాభ్ ఖాన్ గూడ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టీటిడి బోర్డు సభ్యురాలు గడ్డం సీతరంజిత్ రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు వివిధ పనుల్లో బయటకు వచ్చిన సందర్భంలో మంచినీటి




కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలివేంద్రాలు ఉపయోగపడతాయన్నారు.అనంతరం కాంగ్రెస్ సీనియర్ రంగారెడ్డి మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్త య్యే వరకు చలివేంద్రంతో ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖాజ పాషా, రాజు, నజీర్ భాష,బుచ్చిరెడ్డి, బీర్బల్, శివరాజ్, శ్రీకాంత్ రెడ్డి,మహేందర్, ఆరిఫ్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు..

## కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యం..ప్రజా నాయకుడి వెంటే ప్రజలు..

## కాంగ్రెస్‌లో చేరిన కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి, విట్టల్

**శేర్లింగంపల్లి వెలుతురు:**
కాంగ్రెస్ తోనే ప్రజా పాలన సాధ్యమని ప్రజల కోసం పనిచేసే నాయకుడు వెంటే తాము ఉంటామని కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, విట్టల్ వారితోపాటు సుమారు 500 మంది మంగళవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జగదీశ్వర్ గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురేస్తామని పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరి కృషి రేపటి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, మరేళ్ల శ్రీనివాస్, ఏకాంత్ గౌడ్, బాప్పక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ రిపోర్టర్ లక్ష్మణ్ జన్మదిన ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు

**లివికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
మంగళవారం సీనియర్ రిపోర్టర్ లక్ష్మణ్ జన్మదిన పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య నవాబు పెట్ మండల రీపోటర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లక్ష్మణ్ ను శాలువతో కేకు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నవాబు పెట్ మండలా రీపోటర్స్ రమేష్ పాండురంగం రవి పాండు మహేందర్ వెంకట్ అలాగే కిసాన్ సెల్ అధ్యక్షులు




గుండాల శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మీనెపల్లి శివప్రసాద్, అర్కతల, ఉప సర్పంచ్ సంగారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన విజయారత్న విద్యార్థులు

## విద్యార్థులకు శుభాకాంక్షలు

## ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ రెడ్డి.

**మేడిపల్లి వెలుతురు:**
పదవ తరగతి ఫలితాలలో విజయరత్న స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాదించి సత్తాచాటారు.మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో 10/10 సిజీపిఎ సాధించిన విద్యార్థులు 45 మంది 9.8 సిజీపిఎ సాధించిన విద్యార్థులు 30 మంది 9.7 సిజీపిఎ సాధించిన విద్యార్థులు 23 మంది 9.5 సిజీపిఎ సాధించిన విద్యార్థులు 7 మంది 9.3 సీజిపిఎ సాధించిన విద్యార్థులు 22 మంది 9.2 సిజీపిఎ సాధించిన విద్యార్థులు 19 మంది 9 సిజీపిఎ సాధించిన విద్యార్థులు 15 మందితో కలిపి మొత్తంగా 161 మంది విద్యార్థులు 9.0 సిజీపిఎ పైగా సాధించి ఉప్పల్,ఉమ్మడి ఘట్కేసర్ మండల పరిధిలో శిఖరాగ్రాన నిలిచి విజయరత్న విద్యార్దులు విజయకేతనం ఎగురవేశారు.

ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల కఠోర శ్రమ,తల్లిదండ్రుల తోడ్పాటుతో పాటు టీచర్స్ యొక్క నిబద్ధత ఈ విజయానికి మూల కారణమని కొనియాడారు.విద్యా ప్రణాళికలో నూతన మార్పులు జరిగినా,ప్రశ్నాపత్రాల సరళి విధానంలో మార్పులు వచ్చినా వాటిని అధిగమించి ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఎప్పటికప్పుడు అకాడమిక్ షెడ్యూల్స్ మార్చుకుంటూ ఉత్తమ ఫలితాలను




రాబట్టడంలో అగ్రగామిగా నిలిచామని తెలిపారు.

విద్యార్థుల క్రమశిక్షణతో కూడిన సాధన వారి విజయాలకు నాంది అని పేర్కొన్నారు.మంచి ఫలితాలు సాదించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు కె.విజయసేనారెడ్డి, యం.నరేంద్రనాథ్, యం.నరసింహారావు,కె.శ్రీనివాస్ రెడ్డిలు అభినందించి సన్మానించారు.

# వికారాబాద్ విద్యార్థుల జెఇఇ మెయిన్స్ 2024లో ఘన విజయం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
వికారాబాద్ జిల్లాలో గత 14 సంవత్సరాలుగా విద్య, ఆరోగ్య మరియు ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న యజ్ఞ సంస్థ వారి ఆధ్వర్యంలోని స్వామి వివేకానంద గురుకుల పాఠశాల విద్యార్థులు, విద్యా రంగం లోనూ ఆటల రంగం లోనూ ఘన విజయాలను సాధించారు. స్వామి వివేకానంద గురుకూలం సంరక్షణలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ఐఐటీ ఎన్ఐటీ ఐఐఐటీ వంటి అత్యుత్తమ ఇంజనీరింగ్ విద్యా సంస్థలలో అడ్మిషన్ కోసం నిర్వహించే జెఇఇ మెయిన్స్ 2024 పరీక్షలో ఉత్తీర్ణులైయ్యారు. 25 ఎప్రిల్ 2024 న విడుదల అయిన ఫలితాలలో గురుకుల విద్యార్థులు, వికారాబాద్ వాస్తవ్యులు అయిన సాయి మనీష్ రెడ్డి 96.68% తో మరియు సాయి తేజ 95.05%తో విజయాన్ని సాధించారు. దేశంలోని 5 అత్యుత్తమ ఎన్ఐటీ ఐఐఐటీ లలో ఇంజనీరింగ్ సీటు పొందే అవకాశం కైవసం చేసుకున్నారు. అలానే ఐఐటి అడ్వాన్స్ పరీక్షకు అర్హత పొంది ఐఐటీలలో కూడా అడ్మిషన్ కు అర్హత తెచ్చుకున్నారు.

అలానే గత మూడు సంవత్సరాలుగా తైక్వాండో మార్షల్ ఆర్ట్ లో కఠినమైన ప్రశిక్షణ పొందుతున్నటువంటి గురుకుల విద్యార్థులైన సమంత మరియు విక్కీ అను ఇద్దరు బాలబాలికలు ఆగస్టు 2024 లో బెంగళూరులో జరగనున్న ఏషియన్ తైక్వాండో ఛాంపియన్షిప్ 2024 లో పాల్గొనే భారత దేశ జట్టుకు ఎంపిక అయ్యారు. ఈ అంతర్జాతీయ పోటీలో 32 దేశాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారు. భారతీయ జట్టులో తెలంగాణ రాష్ట్రం తరఫున ఎంపికైనటువంటి ముగ్గురు క్రీడాకారులలో ఇద్దరు క్రీడాకారులు స్వామి వివేకానంద గురుకులం వికారాబాద్ కు చెందినవారు అవ్వటం ఎంతో గర్వకారణం.

స్థానిక వికారాబాద్ ఎమ్మెల్యే మరియు తెలంగాణ అసెంబ్లీ సభాపతి అయినటువంటి గౌరవనీయులు గడ్డం ప్రసాద్ గారు ఈరోజు ఈ నలుగురు బాలబాలికలను సన్మానించి వారికి ముందు అవసరమైనటువంటి ప్రశిక్షణకు చదువుకు అన్ని రకాల సహాయం చేస్తానని తెలిపారు. వికారాబాద్ లాంటి చిన్న గ్రామీణ ప్రాంతం నుండి తల్లితండ్రులు లేని విద్యార్థులు ఐఐటి స్థాయి జాతీయ పరీక్షల లో ఉత్తీర్ణులు అవ్వడం అనేది జిల్లాకి గర్వకారణం అని అన్నారు. కేవలం చదువులోనే కాకుండా ఆటలు మార్షల్ ఆర్ట్స్ సంగీతము ఇలా అన్ని అంశాలలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న యజ్ఞ సంస్థను వారు ప్రశంసించారు. ముందు కాలంలో ఇంకా ఎంతోమంది బాలబాలికలు మన జిల్లా నుండి జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో విజయాన్ని పొందాలని వారు తెలిపారు.

యజ్ఞ సంస్థ గత 14 సంవత్సరాలుగా వికారాబాద్ జిల్లాలో విద్య, ఆరోగ్య మరియు ఆధ్యాత్మిక సేవలు అందిస్తుంది. ఈ సంస్థ కార్యకలాపాలలో ముఖ్యమైనది స్వామి వివేకానంద గురుకుల్ ఆఫ్ హ్యూమన్ ఎక్స్ లెన్స్. ధన్నారం గ్రామంలో ఉన్నటువంటి ఈ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ద్వారా 150 కు పైగా తల్లిదండ్రులు లేని బాలబాలికలకు ఉచిత విద్య, వైద్య సదుపాయాలు, ఆరోగ్య పరిరక్షణ, బట్టలు, వారి నిత్య అవసరాలు తీర్చుటకు సమగ్రమైన సేవలు అందిస్తుంది. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు పై చదువులకు లేదా ప్రావీణ్యం కలిగిన ఫీల్డులో ప్రశిక్షణ కు అవసర మైన సహాయాన్ని అందిస్తూ, బాల బాలికలు వాళ్ళ కాళ్ళ పైన నిలబడే వరకు వారి పూర్తి సంరక్షణ బాధ్యత యజ్ఞ సంస్థ తీసుకుంటుంది.



బాల బాలికలలో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం తీసుకువచ్చి వారిని సేవా తత్పరులుగా, సామాజిక నాయకులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ గురుకుల పాఠశాల పూర్ణ విద్య (హోలిస్టిక్ ఎడ్యుకేషన్) అనే విద్యా విధానాన్ని అవలంబిస్తుంది. దీనిలో అన్ని పాఠశాలలో అందించే గణితము, సైన్స్, సోషల్, ఇంగ్లీష్, తెలుగు వంటి సబ్జెక్టులు మాత్రమే కాకుండా బాల బాలికలకు ఇక్కడ సుమారు 30 వివిధ అంశాల పైన అవగాహన ప్రశిక్షణ ఇవ్వబడుతుంది.

ఆధ్యాత్మిక విద్య, యోగ, ధ్యానము, వ్యక్తిత్వ నిర్మాణానికి అవసరమైనటువంటి కార్యక్రమాలు, మానసిక శక్తులు తెలివితేటలు పెరుగుటకు మైండ్ మేనేజ్మెంట్, కంప్యూటర్, ఆచరణాత్మక అభ్యాస పద్ధతుల ద్వారా నేర్చుకునే సైన్స్ మరియు సోషల్ స్టడీస్, సృజనాత్మకత ను పెంచే సంగీతము, నృత్యము, వాయిద్యములు, డ్రాయింగ్, పెయింటింగ్, హస్తకళ, వివిధ ఆటలు మరియు మార్షల్ ఆర్ట్స్ లో ప్రశిక్షణ, ఎలక్ట్రికల్ పనులు, ప్లంబింగ్, వంట పనులు, పొలం పనులు, మొదలగు వృత్తి విద్యలు, సంభాషణ నైపుణ్యాలను, వ్యవహారిక నైపుణ్యాలను పెంచేటటువంటి కార్యక్రమాలు ఇలా ఎన్నో వినూతనమైన అంశాల పైన బాలబాలికలకు శిక్షణ ఇవ్వబడుతుంది.

ప్రతి విద్యార్థి పైన తగిన దృష్టి పెట్టి, ఎవరికి వారి సామర్థ్యములు ఇష్టములకు అనుగుణంగా విద్యా ప్రణాళికను రూపొందించేందుకు ఒక వినూతన మెంటరింగ్ మోడల్ ను ఈ గురుకుల పాఠశాల అవలంబిస్తుంది. స్వయంకృషి, స్వావలంబనం, స్వప్రయత్నం, స్వమూల్యాంకనం అనేటటువంటి పద్ధతుల ద్వారా వారి జీవితాన్ని వారే తీర్చిదిద్దుకునే విధంగా వారికి మార్గదర్శనం చేయబడుతుంది.

ఆధ్యాత్మిక సూత్రాలు, ఉన్నతమైన ఆదర్శాలు, మానవ సామాజిక విలువలు, దేశభక్తి, సేవా తత్పరత, త్యాగభావము, నాయకత్వపు లక్షణాలు మొదలగు ఉన్నతమైన అంశాలతో విద్యార్థుల బాలబాలికల వ్యక్తిత్వ నిర్మాణానికి ఈ గురుకుల పాఠశాల అహర్నిశలు శ్రమిస్తుంది. ఇలా అన్ని రంగాలలో బాల బాలికలకు ప్రోత్సాహం ప్రశిక్షణ మార్గ దర్శనం చేసే గురుకుల విద్యా విధానం యొక్క విశిష్టత కు ఈ చిన్నారులు విద్యా రంగంలోనూ క్రీడా రంగం లోనూ సాధించిన ఘన విజయాలే నిదర్శనం. ఇది గ్రామీణ ప్రాంతాలలో ఎంతో మంది బాల బాలికలకు స్ఫూర్తిని కలిగిస్తుంది అని యజ్ఞ సంస్థ ప్రెసిడెంట్ స్వామి వివేకానంద గురుకులం కరస్పాండెంట్ Dr.ఉజ్వల్ రాజ్ గారు అన్నారు. యజ్ఞ సంస్థకు సహాయ సహకారాలు, స్వచ్ఛంద విరాళాలు, ప్రోత్సాహము అందించే దాతలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రోత్సాహకులు అందరికీ వారు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ చేసారు.

## కాంగ్రెస్‌కు, బిఆర్ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో

# గుణపాఠం తప్పదు: మంద కృష్ణ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
ఎమ్మార్పీఎస్ బీజేపీకి అండగా ఉంటుందని..బీజేపీ ప్రభుత్వం వచ్చాక మోదీ ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేయడం శుభపరిణమని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాదిగలను మోసం చేశాయని... బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిగ సమాజన్ని అణచి వేసిందని ప్రధాని నరేంద్ర మోడీపై నమ్మకంతోనే చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఘాటు వ్యాఖ్యలు చేశారు.మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని హరిత హిల్స్ లో వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొకట్ మాదవరెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ దశాబ్దాల పాటు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ మాదిగలను ఓటుబ్యాంకు మాదిరి వాడుకుందన్నారు. ఎస్సీల వర్గీకరణ చేయాలని, లేకుంటే మాదిగలు నష్టపోతారని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కమిషన్‌లు స్పష్టం చేసినప్పటికీ ఆ ప్రక్రియ పూర్తి చేయలేదన్నారు. ఇంతకాలం ఓట్లు వేసి మోసపోయిన దళితులు, ఇప్పుడు ఆలోచించాలని సూచించారు.అదేవిధంగా రాష్ట్రంలో దశాబ్ద కాలం అధికారంలో ఉన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులపై దాడులు చేయించిందని, ఎన్నో విధాలుగా అణిచివేసిందని మంద కృష్ణ గుర్తు చేశారు.బీఆర్ఎస్ సర్కార్ దళితులకు భూపంపిణీ చేయకపోగా, గత ప్రభుత్వాలు పంచిన భూమిని లాక్కుందని ఆగ్రహంవ్యక్తం చేశారు.అలాంటి పార్టీకి ఓటు వేస్తే మరింత నష్టపోతామని,మాదిగలు తమ బిడ్డల భవిష్యత్తు కోసం ఆలోచించి బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేసి ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపాలని చెప్పారు. అనంతరం కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం పాటుపడిన బీజేపీని, నరేంద్ర మోదీని మద్దతు కూడా ఉండడం చాలా సంతోషకరమని బిజెపి ఎమ్మార్పీఎస్ ఏకమై కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని



మరోసారి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. సెక్యులర్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలను విభజిస్తోందని,యువతీయువకులు తిప్పికొట్టాలన్నారు.బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని, ప్రజలు నమ్మవద్దని విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించి బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తుందని ఓర్వలేకనే కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేపట్టిందన్నారు.బిజెపికి ఎమ్మార్పీఎస్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో చేవెళ్ల బీజేపీ ఇంచార్జి కేఎస్ రత్నం, బీజేపీ వికారాబాద్ అసెంబ్లీ అభ్యర్థి పెద్దింటి నవీన్ కుమార్,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్,ఎస్సీ మోర్చ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు గాలయ్య, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి గణేష్,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి,బీజేపీ సీనియర్ కేపి రాజు,వడ్ల నందు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలి

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు

**జహీరాబాద్, 30 ఏప్రిల్, వెలుతురు :**
ఎన్నికల విధుల పట్ల అన్ని శాఖల అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలని ఆయా అధికారులకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సాధారణ పరిశీలకులు గోపాల్ జి.తివారి, వ్యయ పరిశీలకులు మోతిలాల్ ఎస్ షీటే, కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, లతో కలిసి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అవి వివిధ శాఖల అధికారులతో ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నియోజకవర్గ పరిధిలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ స్టేషన్లో వివరాలు రూట్ మ్యాప్ లో ఓటర్ల వివరాలను కలెక్టర్ అధికారులకు వివరించారు. శత శాతం పోలింగ్ జరిగేందు కోసం స్వీప్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఓటరు చైతన్య



కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని క్రిటికల్ పోలింగ్ స్టేషన్లో మ్యాప్ వివరాలు గ్రీవెన్స్ కమిటీ వివరాలు చెక్పోస్టుల వివరాలు ఎస్ ఎస్ టి , వి ఎస్ టి ,ఎఫ్ ఎస్ టి టీం ల వివరాలు ఆయా టీమ్ల ద్వారా జరుగుతున్న తనిఖీలు చేపట్టిన కార్యక్రమాల వివరాలు ఈ సందర్భంగా సమీక్షించారు. ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు . సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సువిధ యాప్ ద్వారా వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. టోల్ ఫ్రీ నెంబర్ వచ్చే ఫిర్యాదులను నిర్ణిత వ్యవధిలో పరిష్కరించాలన్నారు. ఎం సి ఎం సి ద్వారా ఎన్నికలలో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చెయ్యమన్నట్లు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చెయ్యడం జరుగుతుందన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి సమస్యలు లేకుండా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో సంగారెడ్డి ఎస్పీ రూపేష్, కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ , అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ నోడల్ అధికారులు, ఏ ఆర్ ఓ లు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.





# రోజురోజుకు తగ్గుతున్న విద్యా ప్రమాణాలను పటిష్ట పరుస్తా...

### అధునాతన సౌకర్యాలతో కూడిన లైబ్రరీలను ప్రతి మండలములో ఏర్పాటు చేస్తా

### పారిశ్రామిక శిక్షణ కేంద్రం లేకపోవడంతో దానిని ఏర్పాటు చేస్తా

### నాణ్యమైన వైద్య సేవలు ప్రతి ఒక్కరికి అందెలా కృషి చేస్తా

### కంప్యూటర్ గుర్తుపై ఓటేసి నన్ను ఆశీర్వదించండి

### జహీరాబాద్ స్వతంత్ర ఎంపీ అభ్యర్థి బి. మారుతి రావు

**జహీరాబాద్, 30 ఏప్రిల్, వెలుతురు :**
లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి జరిగే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు ఎన్నికల కమిషన్ కంప్యూటర్ గుర్తును కేటాయించిందని బి. మారుతీ రావు తెలిపారు.

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములో మంగళవారము వారు మీడియా సమావేశం ఏర్పారు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు తగ్గుతున్న విద్యా ప్రమాణాలను పటిష్ట పరచడం కృషి చేస్తానని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ భర్తీ నిరంతరం వచ్చే విధంగా చేసి విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొందించి, ఉద్యోగ కల్పనకు కృషి, ఆధునాతన సౌకర్యాలతో కూడిన లైబ్రరీలను ప్రతి మండలములో ఏర్పాటు చేస్తాను పేర్కొన్నారు. జహీరాబాద్ లో వైద్య కళాశాల అవసరం ఉన్నదని, కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అదేవిదంగా జహీరాబాద్ లో భారీ పరిశ్రమలు ఉన్నప్పటికి పారిశ్రామిక శిక్షణ కేంద్రం లేకపోవడంతో దానిని ఏర్పాటు చేస్తానన్నారు . నేటి యువతరం ఉన్నత స్థాయి ఆలోచనలతో రాజకీయాల్లో చురుకుగా పాల్గొనే లాగా కృషి చేస్తానన్నారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర రైతులే నిర్ణయించుకునేల చేయడానికి కృషి, రైతులు పండించిన పంటలను రైతులు నిలువ చేసుకోవడానికి అంతంత మాత్రాన ఉన్న కోల్డ్ కోల్డ్ స్టోరేజీలను అధిక సంఖ్యలో నిర్మాణం చేయడానికి కృషి చేస్తానని హామీచ్చారు. ఆర్గానిక్ పంటలు పండిచడానికి రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తాని తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గములోని అన్ని గ్రామాలకు సంబంధించిన రోడ్లను ఆధునిక ప్రమాణాలతో నిర్మించడము, నాణ్యమైన వైద్య సేవలు ప్రతి ఒక్కరికి అందెల చేయడానికి వైద్య కళాశాల ఏర్పాటుకై కృషి చేస్తానని తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గం ఒక మంచి పర్యాటక కేంద్రంగా మారటానికి ప్రయత్నం చేస్తున్నారు. మే 13న జరిగే జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలో కంప్యూటర్ గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించి మీకు సేవ చేసే అవకాశం కలిపించాలని జహీరాబాద్ పార్లమెంట్ ప్రజలకు వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, ఫహీం, సాజిద్, సంతోష్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.





# తూప్రాన్‌లో హట్టహసంగా సెల్ బే షోరూమ్ ప్రారంభం

## ప్రారంభ ఆఫర్‌లో 50 వేల స్మార్ట్ టివి కొనుగోలు చేసిన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అఫ్సర్ భాయ్, బుడ్డ భాగ్యరాజు

**తూప్రాన్, ఏప్రిల్, 30. వెలుతురు**
శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ఆధునిక యుగంలో మల్టీబ్రాండ్ రిటైల్ చైన్ సెల్‌బే, యజమాన్యం చేతుల మీదుగా మంగళవారం ఉదయం తూప్రాన్ పట్టణంలోనీ మోర్ సూపర్ మార్కెట్ కు ఎదురుగా తన కొత్త షోరూమ్‌ను కస్టమర్ల కోరిక మేరకు ఘనంగా హట్టహసంగా ప్రారంభించింది. మొదటి రోజు ప్రారంభ ఆఫర్ లో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అఫ్సర్ భాయ్, బుడ్డ భాగ్యరాజు లు కలిసి 50 వేల రూపాయలు చెల్లించి స్మార్ట్ టివి కొనుగోలు చేసి భోని కొట్టారు. తూప్రాన్ పట్టణంలో ఇంత పెద్దఎత్తున అద్భుతమైన సెల్‌బే షోరూమ్‌ను ప్రారంభించేందుకు గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు సెల్‌బే మేనేజ్‌మెంట్‌ను సర్వత్ర అభినందించారు. ఈ సందర్భంగా సెల్ బే యాజమాన్యం మీడియాతో మాట్లాడుతూ తూప్రాన్ ప్రజలకు సకల సౌకర్యాలతో కూడిన సెల్‌బే షోరూమ్‌ను ఏర్పాటు చేయడం గొప్ప సువర్ణఅవకాశం అని అన్నారు. ఇది మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, స్పేర్ పార్ట్స్, ఉపకరణాలు, స్మార్ట్ వాచ్‌లు, స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు మరియు వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల యొక్క అన్ని అవసరాలను తీరుస్తుందనీ తెలిపారు. తూప్రాన్ మరియు పరిసర గ్రామాల ప్రజలందరూ సెల్‌బే షోరూమ్‌ని సందర్శించి వారికి ఇష్టమైన మొబైల్ హ్యాండ్‌సెట్ స్మార్ట్ టీవీ లేదా ల్యాప్‌టాప్‌ను కొనుగోలు చేయాలని మరియు ప్రారంభ ఆఫర్‌లను పొందాలని వారు కోరారు. బ్రాండెడ్ నెక్ బ్రాండ్, కేవలం రూ. 99/- మొదటి మూడు వేలు కస్టమర్లకు, ఆండ్రాయిడ్ టీవీ ప్రారంభ ధర కేవలం రూ. 7999/-, కొన్ని ప్రత్యేక బ్రాండెడ్ టీవీ లతో సౌండ్ బార్ విత్ ఉఫర్ ఉచితంగా లభిస్తుందన్నారు. అలాగే కేవలం రూ. 5999/- కి ఆండ్రాయిడ్ హ్యాండ్‌సెట్ లభిస్తుందన్నారు. మరియు ప్రతి ఒక్కరి డ్రీమ్ ఐ ఫోన్ నెలవారీ ఈ ఎం ఐ లో కేవలం రూ. 2705/- కె పొందవచ్చు అన్నారు. ప్రతి స్మార్ట్ ఫోన్ కొనుగోలు పై ఒక ఖచ్చితమైన బహుమతి, అదే విధంగా రూ.15000/ పై స్మార్ట్ ఫోన్ కొనుగోలు పైన Rs.2499/- విలువగల బ్రాండెడ్ ఇయర్ బడ్స్ ఉచితంగా లభిస్తాయని చెప్పారు. అనంతరం సెల్‌బే సంస్థ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ సోమ నాగరాజు మాట్లాడుతూ అత్యుత్తమ ఉత్పత్తులు మరియు సేవలను అందించడం ద్వారా తమ గౌరవనీయమైన వినియోగదారులకు అత్యుత్తమ షాపింగ్ అనుభవాన్ని



అందించడంలో సెల్‌బే ఎల్లప్పుడూ మొదటి స్థానంలో నిలుస్తుందని చెప్పారు. ఇది తన వినియోగదారులకు అమ్మకాల తర్వాత ఉత్తమ సేవలను కూడా అందిస్తుంది. అర్హతగల కస్టమర్లు మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు మొదలైన వాటిని కొనుగోలు చేయడానికి ఫైనాన్స్ ఆప్షన్‌లను పొందవచ్చని ఆయన చెప్పారు. కంపెనీ తన సేవలను దక్షిణ భారతదేశంలోని మూల మూలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని, అందుకే 3 టైర్ నగరాల్లోకి ప్రవేశించడం ప్రారంభించిందని తెలిపారు. ఇందులో భాగంగా తూప్రాన్ అటువంటి చొరవలో ఒకటి సెల్‌బే షోరూమ్ ప్రారంభించామని అన్నారు. క్షియోమి, రియల్మి, సాంసంగ్, వివో, ఒప్పో, వన్ ప్లస్, పోకో, అప్పిల్, మొదలైన అనేక రకాల మొబైల్ మరియు స్మార్ట్ టీవీ బ్రాండ్‌లకు సెల్‌బే వన్ స్టాప్ హబ్ అని తెలిపారు. అనంతరం సెల్ బే యజమాన్యం సుహాస్ నల్లచెరు మాట్లాడుతూ తన కస్టమర్‌లను చేరుకోవడంలో సెల్‌బే పాత్ర గురించి మరియు ఎప్పటికప్పుడు మెరుగైన రీతిలో సేవలను విస్తరించడం గురించి వివరించారు. ఈ ప్రక్రియలో భాగంగా, తూప్రాన్ పట్టణంలో సొగసైన వాతావరణంతో ప్రారంభించబడిందనీతెలిపారు. సెల్‌బేలో మొబైల్ ఇన్సూరెన్స్ కూడా అందుబాటులో ఉందని, అన్ని ఉత్పత్తులు నిజాయితీ ధరలకే లభిస్తాయని గర్వంగా చెప్పారు. మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఉపకరణాలు మరియు అందుబాటులో ఉన్న ఉత్తమ ప్రారంభ ఆఫర్‌లను కొనుగోలు చేయడానికి వినియోగదారులందరూ కొత్త షోరూమ్‌ను సందర్శించాలని ఆయన అభ్యర్థించారు. సెల్‌బే ఎల్లప్పుడూ కస్టమర్ సర్వీస్ కు ప్రాధాన్యత ఇస్తుందని, అందుకే తమ స్టోర్ పరిసరాల్లో ఉచిత హోమ్ డెలివరీ సౌకర్యం ఉందని చెప్పారు. అనంతరం సెల్‌బే మార్కెటింగ్ డైరెక్టర్ సుదీప్ నల్లచెరు మాట్లాడుతూ కస్టమర్ కొనుగోలు విధానం కొత్త పోకడలను అనుసరిస్తుందని వారికీ అనుగుణంగా తమ మార్కెటింగ్ స్ట్రాటజీ మలుచుకుంటున్నామని చెప్పారు. అందులో భాగంగా సోషల్ మీడియా, డిజిటల్ మార్కెటింగ్ పద్ధతులు అనుసరిస్తున్నామని చెప్పారు . కార్యక్రమం లో వివో జనరల్ మేనేజర్ శ్రీ అతీష్ భార్గవ్ గారు, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ క్షియోమి హెడ్ అన్వార్, ఫైనాన్స్ సంస్థ అధికారులు, సెల్ బే టీమ్ సభ్యులు, బ్రాండ్స్ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, తూప్రాన్ కస్టమర్‌లు గ్రాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొత్తం ఈవెంట్‌ను విజయవంతం చేశారు.





# అత్యుత్తమ ఫలితాలు సాధించిన జహీరాబాద్ శ్రీ చైతన్య విద్యార్థులు

**జహీరాబాద్, 30 ఏప్రిల్, వెలుతురు :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ చైతన్య జహీరాబాద్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి, విజయ దుందుభి మ్రోగించారు. అక్షిత, ఎం.సంధ్య, రేహానుద్దీన్ లు 10 జీపీఏ, 9.8 జీపీఏ ఏడుగురు, 9.7 జీపీఏ పదిమంది విద్యార్థులు సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య , ఏజీఎం పల్లె వెంకట్, అకాడమిక్ కోఆర్డినేటర్ స్వామి, ప్రిన్సిపల్ నాగేంద్ర శర్మ, మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.



# నేలపట్ల గ్రామంలో గడప గడపకు బిజెపి

**చౌటుప్పల్ వెలుతురు ఏప్రిల్ 30:**
బిజెపి యాదాద్రి భువనగిరిజిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారిని భారీ మెజారిటీ తో గెలిపించాలని గ్రామశాఖ అధ్యక్షుడు చౌట శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో 4వ,5వ బూత్ లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. అనంతరం ఉపాధి హామీ కూలీలను కలవడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పబ్బతి శేఖర్ గౌడ్,కిసాన్ మోర్చ మండల ఉపాధ్యక్షులు పబ్బు కుమార్ గౌడ్ , బీజేవైఎం మండల అధ్యక్షులు పబ్బు వంశి గౌడ్, 4వ బూత్ అధ్యక్షులు చౌట సంపత్ గౌడ్,4వ,5వ బూత్ ఉపాధ్యక్షులు,కార్యదర్శులు కాసోజు కనకచారి, వగ్గ కుమార్, బుట్టి లింగస్వామి,చిన్నం లింగం, చౌట దేవేందర్, పాలమాకుల సాయిరాం, మద్దోజు శివ తదితరులు పాల్గొనటం జరిగింది.



# ఓటు నమోదు శాతం పెంచాలి

## ప్రజా సామ్యంలో ఓటు హక్కు గొప్పది : పంగ లింగం ఏపీఎం ఇంచార్జి

**నంగునూర్ మండలం వెలుతురు ఏప్రిల్30:**
ప్రజా సామ్యంలో ఓటు హక్కు చాలా గొప్పదని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇంచార్జి ఏపీఎం పంగ లింగం అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన




నంగునూరు లోని ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య ఇ సీ నెంబర్లకు వివో ఏ లకు ఓటు వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# వానరానికి అంత్యక్రియలు...

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వానరం

## మానవత్వం చాటుకున్న గాలిపెల్లి తిరుపతి

**కరీంనగర్, వెలుతురు, ఏప్రిల్ 30 :**
నగర శివారులోని బొమ్మకల్ బైపాస్ లో సోమవారం రాత్రి గుర్తు తెలియని లారీ ఢీ కొనగా ఓ వానరం మృతి చెందింది. అదే సమయంలో కారులో వస్తున్న గాలిపెల్లి తిరుపతి





చూసి వానరాన్ని వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. దీంతో మానవత్వంతో మూగ జీవి అయిన ఆ వానరానికి మేయర్ యాదగిరి సునీల్ రావు సహకారం తో మానేరు నదీ తీరంలో అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిరిశెట్టి రాజేశ్ గౌడ్, కనుకుంట్ల కవిత, కనుకుంట్ల వేంకటేశం, దొమ్మటి రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## దళితులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

- కొండ్రు పురుషోత్తం

**తుర్కయంజాల్, వెలుతురు:**
సాంఘిక సంక్షేమ శాఖకు మంత్రిని నియమించకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి కొండ్రు పురుషోత్తం అన్నారు. బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కి మద్దతుగా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రేమ్ సాయి ఆధ్వర్యంలో ఇంజపురంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా కొండ్రు పురుషోత్తం విచ్చేసి వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంజాపూర్ లో వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని, కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వం వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తారని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కల్పించింది నరేంద్ర మోడీ ప్రభుత్వమని వారు గుర్తు చేశారు. ముస్లింని, దళితున్ని, గిరిజనులను రాష్ట్రపతిని చేసిన ఘనత బిజెపి అని, ఆప్ కీ బార్ చార్సోపార్ అని నినాదంతో ముందుకెళుతుందని దేశంలో 400 సీట్లకు పైగా బిజెపి గెలుస్తుందని అందులో భువనగిరి పార్లమెంట్ లో మన అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలన్నారు. ధరావత్ శ్రీనివాస్ నాయక్, బత్తుల నవీన్ గౌడ్, మోహన్ గౌడ్, శ్రీకాంత్, లచ్చయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.. వి.జగదీశ్వర్ గౌడ్

**శేర్లింగంపల్లి, వెలుతురు:**
నాయి బ్రాహ్మణులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సోదరుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా జగదీశ్వర్ గౌడ్ హాజరై మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని



వారి సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయిబ్రాహ్మణులు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డికి మద్దతుగా హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, మరేళ్ల శ్రీనివాస్, ఏకాంత్ గౌడ్, బాప్పక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్‌గా అడ్వకెట్ విజయ్ నాయక్ నియామకం...

**భువనగిరి పార్లమెంట్ వెలుతురు ఏప్రిల్ 30:**
భువనగిరి పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్ గా అడ్వకెట్ విజయ్ నాయక్ ను బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ జీ. రామారావు నియమించారు .. మంగళవారం రంగారెడ్డి జిల్లా కోర్ట్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. తదనంతరం విజయ్ నాయక్ ను న్యాయవాదుల



సమక్షంలో ఘనంగా సన్మానించారు... ఈ సందర్భంగా అడ్వకెట్ విజయ్ నాయక్ మాట్లాడుతూ..భువనగిరి పార్లమెంట్ లీగల్ సెల్ కన్వీనర్ గా నన్ను నియమించినందుకు చాలా సంతోషం గా వుందన్నారు. మోదీ నాయకత్వంలో దేశ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని, పేద ప్రజలకు న్యాయపరమైన సేవలు అందిస్తానని అన్నారు. వచ్చే పార్లమెంటరీ ఎన్నికలలో బీజేపీ అధిక మెజారిటీతో గెలవడానికి నిస్వార్థం గా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో పీతం ప్రదీప్ కుమార్, నరేష్ కుమార్, రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్ వంశీ కృష్ణ , న్యాయవాదులు మురళి కృష్ణ, ప్రశాంత్,నరేష్, రామ్అర్జున్ తదితరులు పాల్గొన్నారు..



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:**
మంగళవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కి చెందిన బిజెపి సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివకుమార్, శివ యాదవ్, సత్యం, రామారావు, తదితరులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారికి సికింద్రాబాద్ అభ్యర్థి దానం నాగేందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.





# చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం కాయం..

**నవాబుపెట్ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య .**

**ఎన్నికల ప్రచారం పుల్ మామిడి, చిట్టి గిద్ద, చించల్ పేట్ గ్రామంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య**

**నవాబుపేట మండలంలో పార్లమెంట్ ఎన్నికల గడపగడప ప్రచారంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి భీమ్ భరత్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
మంగళవారం నవాబు పేట మండలం లో ఎన్నికల ప్రచారం 1.పుల్ మామిడి 2.చిట్టి గిద్ద 3 చించల్ పేట్ గ్రామంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య .. పార్లమెంట్ ఎన్నికల గడపగడప ప్రచారంలో భాగంగా చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డితో పాటు రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి భీమ్ భరత్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను మరియు గ్రామ ప్రజలను కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి..,......

ఈ సారి ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్రంలో మాదిరిగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ విజయ కేతనం ఎగరేస్తున్న నేపథ్యం లో అత్యంత భారీ మెజారిటీ తో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గారిని పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యత ను ప్రతి కాంగ్రెస్ అభిమాని, కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు.

గత పదేళ్లుగా ప్రజలను దోచుకున్న దుష్ట బీజేపీ పాలనను గద్దె దించి ప్రజా శ్రేయస్సు కోరే కాంగ్రెస్ కు ప్రజలు అధికారం కట్ట బెట్టడానికి సిద్ధంగా ఉన్న నేపథ్యం లో ప్రతి కార్య కర్త ప్రజల్లోకి వెళ్లి తెలంగాణ లో అధికారం లోకి వచ్చిన మూడు నెలల నుంచి జరుగు తున్న సంక్షేమ పరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరి విలువైన ఓటును కాంగ్రెస్ వైపు మల్లించే దిశగా కటపడి పనిచేయాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు.

గత డెబ్బై ఏళ్ల లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ని సంక్షేమాన్ని నాశనం చేసి దేశాన్ని దివాళా తీయించిన బీజేపీ దుష్ట పాలనను అంత మొందించి, ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పాటుపడే కాంగ్రెస్‌కు అధికారంలోకి తీసుకుని రావాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతి జిల్లా నాయకు రాలు పుష్పమ్మ, బి బ్లాక్ అధ్యక్షుడు రమ్యశ్రీ, గ్రామ అధ్యక్షులు, సర్పంచ్లు,మాజీ సర్పంచ్లు ఎంపిటిసి లు ,స్థానిక నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు...






# ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి...

**ఉపాధి పనులు పనులు పరిశీలన చేసిన ఏవో ఈజిఎంఓ సీఆర్డి మమత...!**

**వికారాబాద్ జిల్లా (ప్రతినిధి వెలుతురున్యూస్):**
వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 6గంటలకే కూలీలు పనిప్రారంభించి ఉదయం 11గంటలకల్లా పనిముగించుకుని ఇళ్లకు వెళ్లాలని ఏవో ఈజిఎంఓ సీఆర్డి మమత సూచించారు.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలంలోని ఎల్లకొండ, నవాబ్ పేట్, ఏక్ మామిడి గ్రామాలల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఏవో ఈజిఎంఓ సీఆర్డి మమత బృందం పరిశీలించారు.పని ప్రదేశంలో కల్పిస్తున్న మౌళిక వసతులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులు కూలీలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.పెరిగిన రేట్లకు అనుగుణంగా కొలతల ప్రకారం పనిచేయాలన్నారు. తీవ్రంగా ఎండలు ఎక్కువగా ఉన్నందున పని ప్రదేశంలో టెంటు, మెడికల్ కిట్లు, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు,తాగునీరు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.కనీస సౌకర్యాలకు ప్రభుత్వం నుండి బిల్లులు చెల్లిస్తారని తెలిపారు.ఎండ తీవ్రతను బట్టి ఉపాధి హామీ కూలీలు ఉదయం పూట పనులకు వెళ్లాలని, మూడు నాలుగు గంటలు పని చేసి ఇంటికి రావాలని కోరారు.ఉపాధి పనులు కొలతల ప్రకారం తీయడం బాగున్నాయాని ఉపాధి హామీ కూలీలతో పాటు మండల పరిషత్ అధికారులను అభినందించారు.ఈ బృందం వెంట ప్లానిటేషన్ మేనేజర్ సీఆర్డి కే.శివరాములు,ఎఫ్ఏఎం సీఆర్డి శ్రీనివాస్,ఏపిడి సరళ,ఎంపీడీఓ అజయ్ కుమార్,ఏపివో లక్ష్మి దేవి,ఈసీ జ్యోతి, టెక్నీకల్ అసిస్టెంట్ విష్ణువర్ధన్,ఫీల్డ్ అసిస్టెంట్స్ సాయన్న, సత్యనారాయణ,ప్రేమ్ కుమార్, ఉపాధి హామీ కూలీలు,తదితరులు పాల్గొన్నారు.







# ఆధునిక సాహిత్యంలో శ్రీ శ్రీ వేగుచుక్క

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:**
శ్రీ శ్రీ జయంతి సందర్భంగా తెలుగు భాషా చైతన్య సమితి మరియు శ్రీధర్ ప్లాజాలోని న్యూ నల్లకుంట లో శ్రీ శ్రీ జయంతి ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ నాలేశ్వరం శంకరం సభ అధ్యక్షుడిగా ప్రముఖ కవి విమర్శకులు రామకృష్ణ చంద్రమౌళి విశిష్ట అతిథిగా ప్రముఖ కవి విమర్శకులు గంట మనోహర్ రెడ్డి మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి సరోజినీ దేవి సభ నిర్వాహకుడిగా తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు పి బడే సాబ్ ఈ సందర్భంగా ముఖ్య అతిథి తెలంగాణ రచయితల సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాలేశ్వరంశంకర్ మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహిత్యంలో శ్రీశ్రీ వేగుచుక్క 30 సంవత్సరాలు తెలుగు సాహిత్యం నడిపిస్తే నేను తెలుగు సాహిత్యాన్ని నడిపిస్తాను అని శ్రీశ్రీ చాటాడు ఆయన రాసిన మహాప్రస్థానం నేటి యువతరానికి దిక్సూచి కొందరు పుట్టుకతో వృద్ధులు ఇలాంటి కొటేషన్లతో ఆయన మహాప్రస్థానంలో ఎన్నో ఉన్నాయి కాళోజి నారాయణ రావు గారు అంటారు.

శ్రీ శ్రీ రాసిన కవితలు పుస్తకాలు చూడాలి గాని ఆయన విప్లవ కవిగా సామ్యవాద కవిగా కార్మికుల కవిగా ఎన్నో సూచిస్తారు ఏది ఏమైనా శ్రీశ్రీ కార్మికుల పక్షాన రాసిన కవిగా నిలబడతాడు ఆయన రాసిన సినీ పాటలు నేటి సినీ రచయితలకు ఒక దిక్సూచిగా ఉంటాయి అని ఆయన అన్నారు సందర్భంగా బడే సాబ్ గారు మాట్లాడుతూ శ్రీ శ్రీ రెండక్షలే కానీ ఆయన ప్రభావం నీటి తరానికి ఎప్పటికీ యువకులపై పడుతుంది.

ప్రతి ఒక్కరూ మహాప్రస్థానం ఖడ్గ సృష్టి ఆయన జీవిత చరిత్ర అనంతంచదవాలని సూచించారు రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ హైదరాబాద్‌కు వచ్చిన సమయంలో ఆయనతో కలిసి మూడు రోజులు గడపడంఆ క్షణాలు మధురానుభూతులు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రవీణ్, గిరిజారాణి, సిపి రావు, తిరుమలరావు, విజయ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి ఫలితాల్లో మీర్పేట్ నారాయణ ప్రభంజనం

**మీర్‌పేట్ వెలుతురు ఏప్రిల్ 30:**
మీర్పేట్ నారాయణ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో 2023 2024 విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో విజయభేరి మ్రోగించింది. ఈ ఫలితాల్లో మీర్పేట్ నారాయణదే పై చేయి. అత్యధిక ఫలితాలు సాధించిన ఏకైక విద్యాసంస్థగా మీర్పేట్ నారాయణ ప్రభంజనం సృష్టించింది. అత్యధిక జిపిఏ సాధించి తమ సత్తా చాటిన ఆణిముత్యాలు జి. వర్ణిక రెడ్డి, జి. వర్తిక రెడ్డి, ఈ . అద్వైతో, కే. సాహితి, కే. శ్రీసాయి శ్రేష్ఠ 1 కే. వైశాలి, పి. జాహ్నవి, వి. దీక్షిత, సి. సిద్ధార్థ, ఎం. సుజయ్ ప్రణీత్ రెడ్డి, వి. అభినవ్ ఈ సందర్భంగా డిజియం గోపాల్ రెడ్డి, ఏజియం రవీంద్ర బాబు, సిఓ మనోహర్, ప్రిన్సిపల్ బాజ్జీ, ఏడి రాజేందర్, ఏఓ మాధవి 10 వ తరగతి ఇన్ చార్జ్ రవి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు. విద్యార్థులకు ఇదే విధంగా భవిష్యత్లో మంచి ఫలితాలను సాధిస్తూ, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తమ అభినందనలను తెలియజేశారు. తల్లిదండ్రులకు కూడా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు ఎంతో సంతృప్తితో నారాయణ ఉపాధ్యాయ బృందం చేసిన కృషికి తమ ప్రశంసలను తెలియజేశారు.





# కాంగ్రెస్‌లోకి తుర్కయంజాల్ బిఎస్పి అధ్యక్షులు వద్దిగళ్ళ బాబు

### కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

**తుర్కయంజాల్,వెలుతురు:**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిఎస్పి అధ్యక్షులు వద్దిగళ్ళ బాబు పట్టణ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ సమీక్షంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి ఆధ్వర్యంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని ఈ ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకమైన నిధులు, అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు జరగాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 12, 14 ఎంపీ స్థానాలు గెలిస్తే రాష్ట్రానికి ప్రత్యేకమైన నిధులు వస్తాయని వారు అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని భువనగిరిని అభివృద్ధి చేసుకుందామని అన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శివలింగం గౌడ్, దోమలపల్లి అంజయ్య,వేముల అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్,మెకం అంజయ్య, చరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బీజేపి పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయి.. బండి రమేష్

**కూకట్‌పల్లి, వెలుతురు:**
పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ పోతూ పోతూ తెలంగాణ నెత్తిన రూ. 7 లక్షల కోట్ల అప్పు పెట్టి పోయాడని రాష్ట్రాన్ని అప్పుల నుంచి బయటపడేలా నేడు సీఎం రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నం చేస్తున్నారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి సోమవారం ఫతేనగర్,



బేగంపేట, కూకట్ పల్లి డివిజన్ లలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ ఏవీబీ పురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బండి మాట్లాడుతూ తెలంగాణలో 26 కులాలను సీఎం రేవంత్ రెడ్డి మళ్లీ బీసీల్లో చేర్చుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసేదే చెబుతుందని చెప్పిందే చేస్తుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని ఓ పక్క బిఆర్ఎస్ మోసం చేస్తే ప్రతి వ్యక్తికి పదిహేను లక్షలు బ్యాంకులో వేస్తామని బిజెపి మోసం చేసిందని విమర్శించారు. ఈ సందర్భంగా ఏబీవీ పురంలో ఇతర పార్టీల నుండి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి రమేష్ పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు దివంగత నాయకులు పీ. జనార్దన్ రెడ్డి, సుదర్శన్ రావు విగ్రహాలకు రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పి. నాగిరెడ్డి గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సుదర్శన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపుకై ఇంటింటి ప్రచారం

**వెలుతురు న్యూస్, రామన్నపేట యాదాద్రి జిల్లా:**
కొమ్మాయగూడెం గ్రామంలో 41 బూతులో ప్రచారం నిర్వహించడం జరిగింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముచ్చటకు మూడోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చేయాలని ప్రజలని కోరుతూ భువనగిరి బిజెపి అభ్యర్థి డాక్టర్




బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చెప్పేసి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇందులో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు బండ మధుకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గోపగోని అశోక్, శక్తి కేంద్ర ఇంచార్జ్ వీరేశం, బిజెపి నాయకులు బెల్లి లింగస్వామి, రేపాక లింగస్వామి, జాలచంద్రయ్య, వెంకటేష్, మచ్చుమహేష్, అశోక్, మృత్యుంజయ, సింహాద్రి ,దామోదర్ రెడ్డి, శంకర్ రెడ్డి, గణేష్, మహేందర్ రెడ్డి, రాజయ్య, పోషగోని నరసింహ, జంగయ్య రేపాక, శివ, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారానికి ఎంపికైన ఎన్నవెళ్ళి రాజమౌళి

**సిద్దిపేట టౌన్ వెలుతురు ఏప్రిల్30:**
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2022 సంవత్సరానికి గాను ప్రకటించిన సాహితీ పురస్కారాలలో భాగంగా సిద్దిపేటకు చెందిన కథల తాతయ్య జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఎన్నవెళ్ళి రాజమౌళి రచించిన ఆటపాట కథల సంపుటికి బాలసాహిత్య విభాగంలో సాహితీ పురస్కారానికి ఎంపిక కావడం జరిగింది.






# సూత్రధారి రాహుల్.... కుట్రదారు రేవంత్...

### సామాజిక మధ్యామాల్లో తప్పుడు పోస్ట్ లు పెట్టిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పై చర్యలు తీసుకోండి...

### ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాధు చేసిన బిజెపి సీనియర్ నాయకులు కొట్టె మురళి కృష్ణ...

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 30:**
సామాజిక మాధ్యమాల్లో అసత్యాల ప్రచార సూత్రధారి రాహుల్ గాంధీ అని కుట్ర దారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కొట్టె మురళీకృష్ణ ఆరోపించారు. క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ పోరాడలేకే అక్రమ పద్ధతులను అవలంబిస్తుందని ఆరోపించారు. ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలు మూకుమ్మడిగా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని దీన్ని ప్రజలంతా గమనించాలని మురళీకృష్ణ కోరారు.

రిజర్వేషన్ల అంశంపై బిజేపి జతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ మాట్లాడిన విషయాన్ని తప్పుడుగాప్రచారం చేస్తూ, మార్ఫింగ్ వీడియో, అడియోలను ఫేస్బుక్ లో పోస్ట్ చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల ని బిజెపి సీనియర్ నాయకులు కొట్టె మురళి కృష్ణ మంగళ వారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాధు చేశారు.. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నీ విమర్శించినట్టు, రిజర్వేషన్ల అంశంపై తప్పుగా మాట్లాడినట్టు ఫేక్ ఆడియో , వీడియో, కాల్ రికార్డు లను క్రియేట్ చేసి




సామాజిక మాధ్యమాల్లో సర్కులేట్ చేస్తున్నారనీ, దీనివల్ల బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పరువు ప్రతిష్టకు, పార్టీకి తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయని, ప్రధానంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ప్రజలను ఓటర్లను ప్రభావితం చేసేలా తన సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ప్రజల మధ్య కుల , మత వ్యవస్థ ల ను తీసుకువచ్చి బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అనలేని విషయాలను తప్పుడు పద్ధతిలో చూపించడానికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాజేందర్ రావు సామాజిక మాధ్యమాన్ని ఎంచుకొని బండి సంజయ్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఫేక్ ఆడియో వీడియో కాల్ రికార్డుల వల్ల బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్, పార్టీకి నష్టం చేకూర్చాలని చూస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు పై ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన తీసుకోవాలని కొట్టె మురళి కృష్ణ ఫిర్యాదులో పేర్కొన్నారు.





# రామన్నపేట డాన్ బాస్కో స్కూల్ కరస్పాండెంట్ చిట్టీ బాబుకి ఘనంగా సన్మానం

### అత్యధిక జిపిఏ సాధించిన విద్యార్థులకి అభినందనలు తెలిపిన ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్

### పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీఐ సేవా భూషన్ అవార్డు గ్రహీత బత్తుల గణేష్

**వెలుతురు న్యూస్ రామన్నపేట యాదాద్రి జిల్లా:**
మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యదిక జీపిఏ సాధించిన విద్యార్థులకి అభినందనలు తెలుపుతూ రామన్నపేట మండల కేంద్రంలోనీ డాన్ బాస్కో స్కూల్ కరస్పాండెంట్ చిట్టీ బాబు కు ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ చిట్టీ బాబు ఆర్టీఐ సేవా భూషణ్ అవార్డు గ్రహీత బత్తుల గణేష్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. స్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ వారికి బోధించిన అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు. అత్యదిక జీపిఏ సాధించినవారు శాగుఫ్తా 9.8(రామన్నపేట), కే.మనాజ్ఞా 9.7(రామన్నపేట), పి.వరలక్ష్మి 9.7(రామన్నపేట), అర్.లక్ష్మి ప్రసన్న 9.5(ఇస్కిల్ల), జి.సింధూరి 9.3(రామన్నపేట), సీహెచ్. అనూష 9.2(నిధాన్ పల్లి), వీరందరూ అత్యదిక మార్కులు సాధించి టాపర్ లుగా నిలిచారు. వీరందరినీ స్కూల్ కరస్పాండెంట్ చిట్టీ బాబు స్కూల్ అవరణంలో పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేరేడి సురేష్, మెట్టు సైదులు, ముత్యాల రమేష్, కూనూరు రాజు, గోగు సతీష్, బద్దుల మహేష్, కూనూరు భక్కులు, బైకాని నరేష్ యాదవ్, ఎస్కే. మోహిన్, స్కూల్ ప్రిన్సిపాల్ పి.ఎన్. జనార్దన్ రావు, హెచ్ ఎం. హరి శంకర్, అధ్యాపకులు సంతోష, హస్మత్, అనిల్ కుమార్, జోజప్పా, నవీన్, మౌనిక, ఉమారాజ్, వెంకట్ కాంబ్లే, ఉపేందర్, అశ్విని, రేష్మా, ఖాతోన్, జువేజీయా, ఏ. భవాణి, షాహిన్, శ్రీకాంత్, సునీత, మహాలక్ష్మి, శోభారాణి, జి.భవాణి, హేనా, కల్యాణి, ఖదీర్, విజయ లక్ష్మి, నర్సయ్య, లింగస్వామి, నజీర్, శ్రీరాం, నరేష్, లక్ష్మి, అండాలు, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో బూర నర్సయ్యదే విజయం

### బిజెపి పట్టణ అధ్యక్షులు తూళ్ళ నరసింహా గౌడ్

**తుర్కయంజాల్, వెలుతురు ఏప్రిల్ 30:**
ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి గడ్డ పైన భారతీయ జనతా పార్టీ బూర నర్సయ్య గౌడ్ దే విజయం ఖాయమని తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు నరసింహ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీరామ్ నగర్ కాలనీ ఇంటింటికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి , సంక్షేమ పథకాలు మొదలైన వివరిస్తూ బిజెపి పార్టీకి మద్దతు నిలిచి దేశ అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమైతుందని వారు పేర్కొన్నారు. దేశం మొత్తం మోడీ ప్రభంజనం కొనసాగుతుందని ఎక్కడికి వెళ్ళినా మోడీ ప్రభంజనం మాత్రమే ఉందని అన్నారు. ఇవి దేశానికి సంబంధించిన ఎన్నికలు కాబట్టి ఓటర్ మహాశయులు ఏ పార్టీలో ఉన్న ఏ కండువా ఉన్న ఓటు మాత్రం బిజెపి పార్టీకి ఓటు వేసి నరేంద్ర మోడీని బలపరచాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని వారు వివరించారు. ఆరు గ్యారెంటీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వంద రోజులు అవుతున్న ఇప్పటి వరకు ఉచిత కరెంటు, రైతుబంధు,



నిరుద్యోగ వృద్ధి, మహిళలకు తులం బంగారం, 2500, మొదలైనవి ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో బచ్చిగళ్ళ రమేష్ , శ్రావణ్ గౌడ్, మైలారం బాబు, కంచనేని దాస్, సంజీవరెడ్డి, విశాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాంచ్ న్యాయ్ గ్యారంటీలతో దేశంలోని అన్ని వర్గాల ప్రజలకి అండగా నిలుస్తుంది బండి రమేష్..

### సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షోను విజయవంతం చేయాలి

### - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**కూకట్‌పల్లి వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గంలో నేడు సాయంత్రం 6 గంటలకి జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో, మూసాపేటలో కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయాలని మంగళవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పాంచ్ న్యాయ్




గ్యారంటీలతో దేశంలో అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పనిచేస్తుందని, కాంగ్రెస్ కు ఓటు వేసి మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రేవంత్ రెడ్డిని ఎంపీగా గెలిపించినట్లే సునీత మహేందర్ రెడ్డిని కూడా కూకట్ పల్లి ప్రజలు భారీ మెజారిటీ అందించాలన్నారు. తెలంగాణకు బిజెపి ఏం చేసిందని ఓట్లు వేయాలని ప్రశ్నించారు. రేపు జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాన్సన్ అండ్ కోరా ఎస్ఎస్సి పరీక్షల విద్యార్థుల విజయకేతనం...

**కరీంనగర్, వెలుతురు, ఏప్రిల్ 30:**
ఎస్ ఎస్ సి 2023-24 సంవత్సరంలో జాన్సన్ అండ్ కోరా విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. మా ఆణిముత్యాలు అయినటువంటి ఎం . సంహిత(10 జి పి ఏ ), ఎన్ .వైష్ణవి(9.8జి పి ఏ), సి హెచ్. హరిణి(9.8జి పి ఏ), వి . సహస్ర(9.8జి పి ఏ), సి హెచ్ . వైష్ణవి(9.7జి పి ఏ), ఏ . సాత్విక్(9.7జి పి ఏ), కె . మైథిలి(9.7జి పి ఏ), పి. సంజన(9.7 జి పి ఏ) మరెన్నో 9.5 జి పి ఏ , 9.3జి పి ఏ లు అంతేకాకుండా కోరా విద్యార్థులు అయినటువంటి . అక్షిత(9.7జి పి ఏ),ఏ . శ్రావ్య(9.3జి పి ఏ) సాధించడం చాలా గర్వకారణం. వీరందరికీ డైరెక్టర్స్ మహిపాల్ రెడ్డి , వర ప్రసాద్, హరికృష్ణ, రామ్ రెడ్డి, సంతోష్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ జాన్సన్ అండ్ కోరా సంస్థలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని ఎంతో గర్వంగా చాటిచెప్పారు. ఇందులో భాగంగా ఎస్ వి జె సి కళాశాల డైరెక్టర్స్ అందరూ కూడా విద్యార్థులను అభినందించి వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.






# పదవ తరగతి ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం

**విద్యార్థిని,విద్యార్థులను అభినందించిన ఎజిఎం వల్లీ కుమార్, ప్రిన్సిపల్ దివ్య**

**విద్యార్థులు పదికి పది జిపిఏ సాధించడం కేవలం నారాయణ విద్యాసంస్థలకే సాధ్యం**

శంకర్‌పల్లి ఎప్రిల్ 30 (వెలుతురు): నిన్న విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో శంకర్ పల్లి నారాయణ పాఠశాల ప్రభంజనం సృష్టించింది. శంకర్ పల్లి పట్టణ పరిధిలో స్థాపించిన మొదటి సంవత్సరంలోని పదికి పది జీపీఏ సాధించడం కేవలం నారాయణ పాఠశాలకే సాధ్యమని పాఠశాల ఎజిఎం వల్లి కుమార్ మరియు పాఠశాల ప్రిన్సిపల్ దివ్య పేర్కొన్నారు. 10 జిపిఏ సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ దివ్య మాట్లాడుతూ తమ పాఠశాల పదవ తరగతి విద్యార్థులలో 9 మంది 10 జిపిఏ, ఐదుగురు విద్యార్థులు 9.8 మరియు 35 మంది విద్యార్థులు 9.0 జిపిఎ సాధించిన విద్యార్థులు ఉన్నారని తెలియజేశారు. తమ పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ, విద్యార్థుల కష్టానికి తగిన ఫలితం లభించిందని ఆమె ఈ సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ అభినందన కార్యక్రమంలో హై స్కూల్ డీన్ శ్రీకాంత్, కోఆర్డినేటర్ కనక రాజు, వైస్ ప్రిన్సిపల్ సనోవర్భాగ్య లక్ష్మి, ఎ ఓ రాజేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే కళాశాల విద్యార్థి ఇంటర్ ఫలితాల్లో సత్తా



జహీరాబాద్, 30, వెలుతురు : ఇంటర్ మీడియట్ పలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు సత్తా చాటారు. కార్పొరేట్ కళాశాల విద్యార్థులకు దీటుగా మార్కులు సాధించారు. ముత్తంగి మహాత్మ జ్యోతిరావు పూలే కళాశాల విద్యార్థిని రాగటే పూజ బైపిసి ప్రధమ సంవత్సరంలో జహీరాబాద్ భరత్ నగర్ కాలనీ చెందిన రాగటే పూజ 437 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండవ స్థానం సాధించింది.

ప్రతిభ కనబరిచిన రాగటే పూజ కు ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శంకర్‌పల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు



శంకర్‌పల్లి ఏప్రిల్ 30 (వెలుతురు): మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో తెలంగాణ మోడల్ స్కూల్ శంకర్పల్లి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 102 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 96 మంది విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. మండల పరిధిలో అత్యధిక ఫలితాలు సాధించిన మూడో పాఠశాలగా 95% పాస్ పర్సంటేజ్ నమోదయింది. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి తెలంగాణ ఆదర్శ పాఠశాల శంకర్పల్లి కి చెందిన విద్యార్థిని కే మధుప్రియ 9.7 జీపిఎ సాధించి మండల టాపర్గా నిలిచింది. జి మౌనిక 9.5/10, జి మహేష్ 9.3/10, ఎన్ హరిణి 9.3/10, టి సుప్రియ 9.3/10, సాయి శ్లోక 9.2/10, జి రుచిత 9.2/10, జె వంశీ 9.2/10, ఎస్ పల్లవి 9.0/10, హిమ బిందు 9.0/10, మన్మిత 9.0/10, సీమా ముస్కాన్ 9.0/10 తదితరులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 8 జిపిఏ సాధించిన విద్యార్థులు 28, 7 జిపిఎ సాధించిన విద్యార్థులు 39 6 జిపిఏ సాధించిన విద్యార్థులు14, 5 జిపిఏ సాధించిన విద్యార్థులు 3. మండలంలోనే అత్యధిక జీపీఎ సాధించిన పాఠశాలగా మోడల్ స్కూల్ ఉత్తమ ప్రతిభ కనబరచడంతో మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జి మహేశ్వర్ రావు, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

న్యూఢిల్లీ,ఏప్రిల్30 (వెలుతురు): దేశంలో బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పడుతున్నాయి. ఏప్రిల్ నెలలో పరుగులు పెట్టిన పసిడి ధర.. నెల చివరిలో కాస్త స్వల్పంగా తగ్గుతూ వస్తోంది. ఏప్రిల్ 30వ తేదీన పది గ్రాముల బంగారం ధరపై స్వల్పంగా తగ్గింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,540 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.72,590 ఉంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.67,390 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.73,520 ఉంది. ఇక దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,540ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,590 ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.66,690 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,740 ఉంది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,540 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,590 ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,540 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,590 ఉంది. ఇక దేశంలో కిలో వెండి ధర రూ.83,900 ఉంది.ఇండియన్ బులియన్ జువెలర్స్ అసోసియేషన్ విడుదల చేసిన ధరలు వివిధ స్వచ్ఛతలతో కూడిన బంగారం ప్రామాణిక ధర గురించి సమాచారాన్ని అందజేస్తాయి. ఈ ధరలన్నీ పన్ను, మేకింగ్ ఛార్జీలకు ముందు ఉంటాయి. కానీ వాటి ధరలలో జీఎస్టీ ఉండదు. ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు, పన్నులు కూడా ఉన్నందున బంగారం లేదా వెండి ధరలు ఎక్కువగా ఉంటాయని గుర్తించుకోవాలి. మీరు బంగారాన్ని కొనుగోలు చేయాలనుకుంటే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్‌తో ఎల్లప్పుడూ ధృవీకరించబడిన బంగారాన్ని కొనుగోలు చేయాలి. కొత్త నిబంధన ప్రకారం, ఆధార్ కార్డుపై 12 అంకెల కోడ్ ఉన్నట్లే, బంగారంపై కూడా 6 అంకెల హాల్‌మార్క్ కోడ్ ఉంటుంది. దీన్ని హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ అంటారు.

## లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ప్రియాంక దూరం

**ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా వ్యూహం**

న్యూఢిల్లీ,ఏప్రిల్30 (వెలుతురు): లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఒక్క సీటు నుంచి పోటీ చేయకుండా దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తే పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆమె భావిస్తున్నట్లుగా సమాచారం. అంతేకాకుండా తాను పోటీ చేస్తే వారసత్వంపై విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రియాంక అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో పోటీకి దూరంగా ఉంటూ పార్టీ తరుపున ప్రచారం చేయాలని ప్రియాంక ఫిక్స్ అయినట్లుగా తెలుస్తోంది. మే 3వ తేదీ నుంచి ఆమె యూపీలో ప్రచారం ప్రారంభించనున్నట్లు సమాచారం. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేథీ, రాయ్‌బరేలీ లోక్ల సభ స్థానాల్లో ఎవరు పోటీ చేస్తారనేదానిపై మరో 24 గంటల్లో క్లారిటీ రానుంది. అమేథీ నుంచి పోటీ చేసేందుకు ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా ఆసక్తి చూపుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ రెండు స్థానాలకు ఐదో విడతలో భాగంగా మే 20వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఇక అమేథీ నుంచి బీజేపీ తమ అభ్యర్థిగా స్మృతి ఇరానీని ప్రకటించగా ఆమె నిన్న నామినేషన్ వేశారు. ఇక రాహుల్ గాంధీ గతంలో కేరళలోని వాయనాడ్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచారు. దీంతో మళ్లీ అక్కడినుంచే పోటీకి దిగారు.





**బాసర, ముథోల్, తానూర్ మండలాల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న**

# అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్

ముథోల్ మండలం వెలుతురు ఏప్రిల్ 30: ముథోల్ మండల కేంద్రంలో జరిగిన బాసర, ముథోల్, తానూర్ మండలాల విస్తృతస్థాయి సమావేశంలో బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్‌తో కలిసి పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ గతంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు ముథోల్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల కోసం స్థానిక ఎమ్మెల్యే రామారావ్ పటేల్ గారితో కలిసి కృషి చేస్తానని హామి ఇచ్చారు...

మీ ప్రతినిధిగా పార్లమెంట్‌కు పంపించేందుకు ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయిలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారీ అల్జాపూర్ శ్రీనివాస్, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమన్న, జిల్లా అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి, పార్లమెంట్ కో ఇంచార్జ్ అశోక్ ముస్తాపురే, బీజేపీ పార్టీ జిల్లా బాధ్యులు ,మండల అధ్యక్షులు, వివిధ పదాధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పదవ తరగతి పరీక్ష ఫలితాలలో**

# అచీవర్స్ విద్యార్థుల ప్రభంజనం...

కరీంనగర్, వెలుతురు, ఏప్రిల్ 30: స్థానిక కోతి రాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మంగళవారం విడుదల చేసిన ఎస్.ఎస్.సీ . ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యధిక జి.పి.ఏ.లు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఇందులో ఎల్. ఆనంత్ సాయి, ఎల్. షణ్ముఖ సాయి, ఎం. దీక్షిత మరియు ఎం. నిశ్చల 10 జిపిఏలు సాధించి ముందు వరుసలో నిలిచారు. అత్యధిక జీ.పీ.ఏ.లు సాధించి 100% ఉత్తీర్ణతో జయకేతం ఎగురవేశారు. దీనిలో సబ్జెక్టులవారిగా తెలుగులో 15 ,హిందీలో 15 ,ఇంగ్లీషులో 21 మంది , గణితం లో 15. సైన్స్ లో 16, సోషల్ లో 19 అత్యధికంగా సాధించి అగ్రగామిగా నిలిచారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో 10 జీ.పీ.ఏ.లు,9.8 సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్ పల్లవి సన్మానించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సి.హెచ్ .వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్ .పల్లవి పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.









**కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

# గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

శంకర్‌పల్లి ఎప్రిల్ 30 (వెలుతురు): చేవెళ్ళ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం శంకర్ పల్లి లో బీఆర్ఎస్ మండల మరియు మున్సిపల్ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు.

పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త పనిచేసి చేవెళ్ల ఎంపీ స్థానాన్ని బహుమతిగా ఇవ్వాలని సూచించారు. పార్టీ కష్టాల్లో ఉన్న సమయంలో కొందరు నాయకులు పార్టీ మారినా.. కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా పనిచేయాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తయారు చేశారని చెప్పారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతుల పంటలు ఎండిపోతున్నా పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

## కోవిడ్ వ్యాక్సిన్‌పై మరో దుమారం : దుష్ప్రభావాలు ఉన్నాయని గుర్తింపు

న్యూఢిల్లీ,ఏప్రిల్30 (వెలుతురు): కొవిడ్–19 వ్యాక్సిన్‌పై మరోసారి వివాదం ముసురుకుంది. ఇన్నాళ్లు దీనిపై రకరకాల వాదనలు వినిపిస్తున్నప్పటికి అధికారికంగా ఎవరూ సైడ్‌ఎఫెక్ట్స్‌ను ఎత్తి చూపలేదు. ఈ కొవిడ వ్యాక్సిన్‌తో దుష్ప్రభావాలు ఉన్నాయని తొలిసారిగా ఆస్ట్రాజెనెకా ఫార్మాస్యూటికల్ దిగ్గజం నోరు విప్పింది. యునైటెడ్ కింగ్‌డమ్ హైకోర్టు సమర్పించిన డాక్యుమెంట్స్‌లో కీలక అంశాలను వెల్లడించింది ఆస్ట్రాజెనెకా సంస్థ. చాలా అరుదైన సందర్భాల్లో వచ్చే టీటీఎస్‌కి కొవిడ్ –19 వ్యాక్సిన్ కారణం కావచ్చని పేర్కొంది. టీటీఎస్ అంటే థ్రాంబోసిస్ విత్ థ్రాంబోసైటోపెనియా సిండ్రోమ్. ఈ వ్యాధి కారణంగా రక్తం గడ్డకట్టడం జరుగుతుందని అదే టైంలో రక్తంలోని ప్లేట్‌లెట్ కౌంట్‌ను కూడా తగ్గిస్తుందని తెలిపిందని టెలిగ్రాఫ్ పేర్కొంది. కోవిషీల్డ్‌తోపాటు వాక్స్జెవ్రియా వ్యాక్సిన్‌ను ఆస్ట్రాజెనెకా, ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ కలిసి రూపొందించాయి. ఈ వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత అనేక ఆరోపణలు వచ్చాయి. దీని వల్ల రోగులు వేరే వ్యాధుల బారిన పడుతున్నారని చాలా మంది వైద్యులు మొత్తుకున్నారు. కానీ ఆస్ట్రాజెనెకా మాత్రం వాటిని ఖండిస్తూ వచ్చింది. కోర్టుల్లో కూడా చాలా కేసులు ఈ వ్యాక్సిన్‌పై వేశారు. ఇన్నాళ్లకు వాటన్నింటికీ ఫుల్‌స్టాప్ పెడుతూ తాము తయారు చేసిన వ్యాక్సిన్ వల్ల సైడ్‌ఎఫెక్ట్ ఉన్నట్టు కోర్టుకు తెలిపిందీ ఆస్ట్రాజెనెకా. ఈ వ్యాక్సిన్ వల్ల చాలా మంది తీవ్రమైన అస్వస్థతకు గురవుతున్నారని వేర్వేరు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని కేసులు రిజిస్టర్ అయ్యాయి. కొందరు కోర్టులను కూడా ఆశ్రయించారు. ఈ కంపెనీకి వ్యతిరేకంగా మొదటి కేసును జామీ స్కాట్ అనే వ్యక్తి దాఖలు చేశాడు. 44 ఏళ్ల స్కాట్ వ్యాక్సిన్ తీసుకున్న పది రోజులకే అస్వస్థతకు గురయ్యారు. అప్పుడే అతన్ని ఆసుపత్రిలో చేర్పిస్తే వ్యాక్సిన్ వల్ల వచ్చే ఇమ్యూన్ థ్రోంబోసైటోపెనియాగా వైద్యులు అనుమానించారు.

స్కాట్ తాత్కాలికంగా కోలుకున్నా పూర్తిగా ఆరోగ్యవంతుడు కాలేకపోయాడు. ఆయన మెదడు దెబ్బతింది. ఆ వ్యక్తి బతకడం కష్టమని పదే పదే వైద్యులు కుటుంబాని చెపుతూ వచ్చారు. దీనంతటికీ వ్యాక్సినే కారణమని గ్రహించిన స్కాట్ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఆయనతోపాటు సుమారు 51 కేసులు నమోదు అయ్యాయి. వీళ్లంతా వంద మిలియన్ డాలర్లు నష్టపరిహారం సంస్థ నుంచి కోరుతున్నారు.

ఇన్నాళ్లూ ఈ ఆరోపణలు ఖండిస్తూ వచ్చింది ఆస్ట్రాజెనెకా. టీటీఎస్ కు కారణం వ్యాక్సిన్ అనే వాదనతో తాము ఏకీభవించబోమంటూ వాదిస్తూ వచ్చారు. ఇన్నాళ్లు తప్పు అన్నది ఇప్పుడు ఒప్పుకుందా సంస్థ. ఫిబ్రవరిలో కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో సంస్థ ఇలా చెప్పుకొచ్చింది. ' ఏజెడ్ టీకా వల్ల చాలా అరుదైన సందర్భాల్లో టీటీఎస్‌కి కారమమవుతుందని గ్రహించాం. దీనికి కారణాలు మాత్రం తెలియడం లేదు. బాధితుల తరఫున వాదించిన లాయర్లు... వ్యాక్సిన్ లోపభూయిష్టంగా ఉందని వాదించారు. ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించడంలో కూడా సంస్థ ప్రయత్నించలేదని మార్కెట్‌లోకి వదిలారంటూ వాదించారు. దీన్ని ఆస్ట్రాజెనెకా సంస్థ లాయర్లు ఖండించారు. ఈ కరోనా వ్యాక్సిన్‌పై తొలి కేసు వేసిన జామీస్కాట్ భార్య ది టెలిగ్రాఫ్ పత్రికతో మాట్లాడుతూ జామీ పరిస్థితికి ఆస్ట్రాజెనెకా , ఆ సంస్థ తయారు చేసిన వ్యాక్సిన్ మాత్రమే కారమణని వాపోయారు. ఈ లోపాన్ని ప్రపంచమంతా గుర్తించిందని తెలిపారు. ఇప్పుడు వాళ్లు అంగీకరించడానికి మూడేళ్ల సమయం పట్టిందని నిజంగా ఇదో పెద్ద పురోగతిగా అభిప్రాయపడ్డారు.





# రొయ్యల స్పెషల్స్

## గోంగూరతో రొయ్యల కూర

**కావలసినవి:**

రొయ్యలు: పావుకిలో, గోంగూర: 4 కట్టలు(సన్నవి), పచ్చిమిర్చి: 15, ఉల్లిపాయలు: రెండు, ఎండుకొబ్బరి పొడి: టీస్పూను, అల్లంవెల్లుల్లి: 2 టీస్పూన్లు, గరం మసాలా : టీస్పూను, కారం: టీస్పూను, పసుపు: అరటీస్పూను, కొత్తిమీర తురుము: టేబుల్‌స్పూను, ఉప్పు: తగినంత, నూనె: 4 టేబుల్‌స్పూన్లు,

**తయారుచేసే విధానం:**

బాణలిలో గోంగూర, సన్నగా చీల్చిన పచ్చిమిర్చి, ఉప్పు వేసి వేయించాలి. తరవాత మిక్సీలో వేసి ముద్దలా చేయాలి. మరో బాణలిలో నూనె వేసి కాగాక ఉల్లిముక్కలు వేసి వేగాక రొయ్యలు వేసి ఓ నిమిషం ఉడికించాలి. రొయ్యల్లోంచే నీరు వస్తుంది. ఉప్పు, కారం, పసుపు, అల్లంవెల్లుల్లి ముద్ద వేసి బాగా కలపాలి. నీరు సరిపోదు అనుకుంటే కొద్దిగా పోసి ఉడికించాలి. రొయ్యలు ఉడికిన తరవాత ఎండుకొబ్బరి, గరంమసాలా, కొత్తిమీర తురుము, గోంగూర ముద్ద వేసి బాగా కలిపి నూనె తేలేవరకూ ఉడికించి దించాలి.



## చింతచిగురు రొయ్యల కూర

**కావల్సినవి:**

చింత చిగురు కప్పు, కాస్త పెద్ద రొయ్యలు పావుకిలో, ధనియాల పొడి చెంచా, జీలకర్రపొడి అరచెంచా, ఉల్లిపాయ ఒకటి, కొత్తిమీర కట్ట, వెల్లుల్లి రేకలు ఐదారు, నూనె మూడు టేబుల్‌స్పూన్లు, గసగసాల పొడి చెంచా, దాల్చిన చెక్కపొడి అరచెంచా, అల్లం వెల్లులి పేస్టు చెంచా, పసుపు చిటికెడు, ఉప్పు తగినంత, పచ్చిమిర్చి ఐదు, కారం చెంచా.



**తయారీ:**

ముందుగా రొయ్యలని శుభ్రం చేసి పెట్టుకుని అందులో పసుపూ, కొద్దిగా ఉప్పూ, సగం అల్లంవెల్లుల్లి పేస్టు వేసి వాటికి పట్టేట్టుగా కలిపి పెట్టుకోవాలి. ఇప్పుడు కడాయిలో నూనె వేసి అది వేడెక్కాక తరిగిన ఉల్లిపాయముక్కలూ, పచ్చిమిర్చీ వేసి దోరగా వేయించుకోవాలి. ఉల్లిపాయ ముక్కలు వేగాక అందులో రొయ్యలు కూడా వేయాలి. పచ్చివాసన పోయేవరకూ వేయించి అప్పుడు మూత పెట్టి మరికాస్త సేపు మగ్గనివ్వాలి. ఇప్పుడు చింతచిగురుని అరచేతుల్లో వేసి బాగా నలిపితే పొడిలా తయారవుతుంది. దీన్ని రొయ్యల్లో వేసి మిగిలిన అల్లంవెల్లుల్లి పేస్టూ, వెల్లుల్లిరేకలూ చేర్చాలి. తర్వాత ఉప్పూ, కారం, గసగసాలపొడీ, జీలకర్రపొడి, దాల్చిన చెక్కపొడి, ధనియాలపొడి వేసుకోవాలి. అవన్నీ వేసి బాగా కలిపిన తర్వాత కాసిని నీళ్లు పోసి మూతపెట్టేయాలి. ఇందులో ప్రత్యేకించి మసాలా వేయాల్సిన అవసరం లేదు. కూర దగ్గరకు వచ్చిన తర్వాత దింపేసి, కొత్తిమీరతో అలంకరిస్తే చాలు.

## ప్రాన్స్ సాంబార్ మసాలా

**కావల్సినవి:**

నూనె నాలుగుటేబుల్‌స్పూన్లు, ఉల్లిపాయలు నాలుగు, కొబ్బరి తురుము పావుకప్పు, వెల్లుల్లి ముద్ద టేబుల్‌స్పూను, టొమాటోలు ఆరు, జీలకర్రపొడి చెంచా, పసుపు చిటికెడు, కారం చెంచా,సాంబార్ మసాలా చెంచా, నీళ్లు కప్పు, వెనిగర్ చెంచా, చక్కెర టేబుల్‌స్పూను, కొత్తిమీర కట్ట, ఉప్పు తగినంత.



**తయారీ:**

ముందుగా బాణలిలో నూనె వేడిచేసి ఉల్లిపాయ ముక్కలు వేయించాలి. అవి వేగాక వెల్లుల్లి ముద్ద వేయాలి. రెండు నిమిషాల తరవాత కొబ్బరి ముద్ద వేయించాలి. కొబ్బరి పచ్చివాసన పోయాక కాసిని నీళ్లు చల్లాలి. అందులో టొమాటో ముక్కలూ, తగినంత ఉప్పూ, జీలకర్రపొడి, పసుపు, కారం, సాంబార్ మసాలా వేసేయాలి. కొన్ని నిమిషాలకు ఇది గ్రేవీలా తయారవుతుంది. అప్పుడు శుభ్రం చేసిన రొయ్యలూ, నీళ్లూ, చక్కెరా, వెనిగర్ వేసి బాగా కలపాలి. రొయ్యలు ఉడికి ఇది గ్రేవీలా తయారయ్యాక కొత్తిమీర చల్లి దింపేస్తే సరిపోతుంది.

## రొయ్యల కిచిడీ

**కావల్సినవి:**

శుభ్రం చేసి, కారం, ఉప్పు పట్టించిన రొయ్యలు కప్పు, పసుపు అరచెంచా, సాంబార్ పొడి చెంచా, పచ్చిమిర్చి తరుగు చెంచా, అల్లం వెల్లుల్లి పేస్టు చెంచా, ఉప్పు తగినంత, కరివేపాకు రెబ్బలు రెండు, టొమాటో, బంగాళాదుంప ఒక్కోటి చొప్పున, కొబ్బరితురుము రెండు చెంచాలు, ఉల్లిపాయలు రెండు, బియ్యం రెండుకప్పులు, నానబెట్టిన పెసరపప్పు టేబుల్‌స్పూను, మినప్పప్పు టేబుల్‌స్పూను(నానబెట్టుకోవాలి), నెయ్యి రెండు టేబుల్‌స్పూన్లు.




**తయారీ:**

కుక్కర్‌ని పొయ్యిమీద పెట్టి నెయ్యి వేయాలి. అది కరిగాక ఉల్లిపాయముక్కలు వేయించాలి. అవి వేగాక పచ్చిమిర్చి తరుగూ, అల్లంవెల్లుల్లి ముద్ద, టొమాటో ముక్కలూ, కరివేపాకు రెబ్బలూ, కొబ్బరితురుమూ, బంగాళాదుంప ముక్కలూ, రొయ్యలు వేయాలి. రొయ్యలు కొద్దిగా వేగాయనుకున్నాక కడిగిన బియ్యం, పెసరపప్పు, మినప్పప్పు, తగినంత ఉప్పూ, పసుపూ, సాంబార్‌పొడి, నాలుగున్నర కప్పుల నీళ్లు పోసి మూత పెట్టేయాలి. మూడు కూతలు వచ్చాక దింపేస్తే చాలు.

## వంటకు నియమాలున్నాయి

- స్త్రీలు వంటచేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకొంటే ఇంటిలోని వారంతా ఆరోగ్యంగా ఉంటారు.
- పప్పుదినుసుల్ని, కూరగాయల్ని వాడేదానికి ముందు, ఉడికించిన తర్వాత సరైన పద్ధతులు పాటించి పోషక పదార్థాలు నష్టపోకుండా జాగ్రత్త పడాలి.
- వంట చేయబోయే ముందు చేతుల్ని శుభ్రంగా కడుక్కోవాలి. చేతిని తుడుచుకోడానికి మంచిగుడ్డ కాని నాప్‌కిన్ గాని వాడాలి.
- కూరలు తరగటానికి ఉపయోగించే చాకు, కత్తిపీట వంటి వాటిని కడిగిన తర్వాతే వాడాలి.
- ఆకుకూరలనూ, కాయగూరలనూ కూడా తరిగే ముందు కడగాలి.చి వంట పాత్రలను మంచినీటితో కడిగిన తర్వాతే వాటిని వాడాలి.



- పదార్థాలని ఉడికించేటప్పుడు వాటికి తగినన్ని నీళ్ళు మాత్రమే పోయాలి. ఎక్కువ నీళ్ళు పోస్తే దాంట్లోని పోషకాలు నశిస్తాయి.
- ఆవిరి మీద ఉడికించిన (లేక కుక్కరులో వండిన) పదార్థాల్లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయి.
- పదార్థాల్ని ఏవిధంగా ఉడకబెట్టినా వాటిపై తప్పక మూతలు ఉండాలి.
- ఆకు కూరలలో గడ్డి, పీచు మొదలైనవి లేకుండా చూడాలి. ఒక్కొక్క సారి ఆకుల వెనుక వైపున పురుగు గుడ్లు కూడా ఉంటాయి. అందుకే వాటిని చాలా జాగ్రత్తగా కడగాలి.
- వంటయింట్లోకి గాలి, వెలుతురు బాగారావాలి. తలుపు లెప్పుడూ మూసి ఉంచకండి. మూసి ఉంచినట్లైతే ఒక విధమైన వాసన వస్తుంది. బొద్దింకలు, సాలీళ్ళు మొదలైన క్రిములెన్నో చేరతాయి.
- వంట ఇంటిలో తడి బూజులు లేకుండా చూసుకోవాలి.
- కిచెన్‌లో రాత్రి పూట ఒక చిన్న బల్బును వేసి ఉంచితే బొద్దింకలు, పురుగులు చేరవు.
- పప్పులు కడిగిన నీళ్ళు, కూరలు ఉడికించిన నీళ్ళు సింక్‌లో పోస్తే వెంటనే మంచినీరు పోసి కడగాలి. తర్వాత కొద్దిగా డెటాల్ నీళ్ళను గాని, ఫినాయిల్ కలిపిన నీళ్ళుగాని పోస్తే మురికి వాసన ఉండదు.
- కిచెన్‌లో వంటచేసే చోటును (లేదా స్టౌ పెట్టే గట్టును) సింక్‌ను తరచుగా డెటాల్‌తో కడుగుతుండాలి.
- ఒక అరబకెట్ నీళ్ళలో 2, 3 చుక్కలు డెటాల్ వేస్తే చాలు. ఫినాయిల్ వాసన కిట్టనివారికి ఇది మంచిది.
- కూరలు తరిగేటప్పుడు వచ్చిన పై పొట్టు (లేక పెచ్చులు) ఆకుకూరల మొదళ్ళు వెంటనే తీసుకెళ్ళి డస్ట్‌బిన్‌లో వేస్తుండాలి.
- వెట్‌గ్రైండర్, మిక్సీజార్‌లను వాడిన వెంటనే కడిగి శుభ్రపరచాలి.
- సింక్‌లో కలరాఉండలు వేసి ఉంచితే పురుగులు,బొద్దింకలు రావు.
- మీ పెంపుడు జంతువుల్ని ఎప్పుడూ వంటగదిలోకి రానీయకండి. గ్యాస్ స్టవ్ గురించి జాగ్రత్తలుచి గ్యాస్ స్టవ్‌ని నేలకు రెండున్నర అడుగుల ఎత్తైన బల్లపై గాని అరుగుపై గాని పెట్టి ఉంచాలి.చి స్టవ్‌కు క్రిందుగా రెండు అడుగుల దూరంలో సిలెండర్ అమర్చుకోవాలి.
- సిలెండర్‌ను ఎప్పుడూ నిటారుగా నిలబెట్టే ఉంచాలి. అంతేగాని ఏటవాలుగా గాని , అడ్డంగా గాని పెట్టకూడదు.
- గ్యాస్ స్టవ్‌ని లైటర్‌తోనే వెలిగించడం మంచిది. అగ్గి పెట్టెవద్దు.
- గ్యాస్ స్టవ్ దగ్గర్లో పెట్రోలు, కిర్సనాయిల్ లాంటి మండే పదార్థాలేమీ ఉండకూడదు. కొద్దిపాటి వేడికే అవి అంటుకొంటాయి. కనుక చాలా ప్రమాదం.
- స్టవ్ బర్నర్ స్విచ్‌లను కట్టివేసి రెగ్యులేటర్ కూడా కట్టివేయాలి. అప్పుడు గ్యాస్ లీకేజీకి అవకాశం ఉండదు.
- మీరు వంటిల్లు తెరిచేసరికి గ్యాస్ వాసన వస్తోంటే అగ్గిపుల్ల వెలిగించడం, లైట్ స్విచ్ వేయడం చేయకండి. కిటికీలూ, తలుపులూ అన్నీ తెరచి మెకానిక్ ను పిలవండి. – గ్యాస్ స్టవ్ వెలిగించమనో, ఆర్పివేయమనో పిల్లలని పురమాయించకండి. అసలు పిల్లల్ని స్టవ్ సమీపంలోకే రానివ్వవద్దు. – వంటచేసేటప్పుడు ఎప్పుడూ కాటన్ బట్టలే ధరించండి. – గ్యాస్ స్టవ్ మీదనుండి పాత్రలను, మూకుడు, మొదలైన వాటిని దింపడానికి పట్టకారు ఉపయోగించండి.

## తాపాన్ని తగ్గించే ఫ్రూట్ యోగర్ట్

ఎండలు మండిపోతున్నాయ్. అలా అరగంట బయటికి వెళ్లొస్తే చాలు... ఒంట్లో సగం నీరు బయటికిపోతున్నట్టే అనిపిస్తుంది. అందుకే సమ్మర్ సీజన్లో తీసుకోవాల్సిన ఆహారం వేరే ఉంటుంది. ఒంటికి చల్లదనాన్ని అందించే ఆహారాన్ని తీసుకోవాలి. ఇదిగో ఈ ఫ్రూట్ యోగర్ట్ చేసుకుని తినండి.

**కావాల్సిన పదార్థాలు**

పుచ్చాకయ ముక్కలు రెండు కప్పులు, పెరుగు (చిక్కనిది) ఒక కప్పు, చక్కెర రెండు టీస్పూనులు, తేనె ఒక టేబుల్ స్పూను, కండెన్స్ డ్ మిల్క్ క్రీమ్ రెండు టీస్పూనులు, నిమ్మరసం అర టీస్పూను

**తయారుచేసే విధానం:**

పుచ్చకాయల గింజలు తీసేసి ముక్కలు కోసుకోవాలి. మరీ చిన్నవి, పెద్దవి కాకుండా మీడియం సైజులో ఉండాలి ముక్కలు. వాటిని ప్లాస్టిక్ కవర్ లో వేసి డీఫ్ ఫ్రిజ్ లో రాత్రంతా పెట్టాలి. అవి మంచుముక్కల్లా ఫ్రీజ్ అవుతాయి. ఇప్పుడు మిక్సీ గిన్నెలో ఈ పుచ్చకాయ ముక్కలు, పంచదార, మిల్క్ క్రీమ్, పంచదార, నిమ్మరసం వేసి బాగా తిప్పాలి. మెత్తటి పేస్టులా అవుతుంది. దీనిని తీసి ఒక గిన్నెలో వేసి డీఫ్రీజ్ లో గంటసేపు ఉంచాలి. ఆతరువాత మళ్లీ బయటికి తీసి మిక్సీలో వేయాలి. ఆ పేస్టు ఇంకా మృదువుగా అవుతుంది. దానిని గిన్నెలో వేసి మళ్లీ డీప్ ఫ్రిజ్ లో పెట్టాలి. ఇలా రెండు మూడు సార్లు ఫ్రిజ్ లో పెట్టి తీసి, మిక్సీ వేసి ఇలా చేస్తుంటే అది ఐస్ క్రీములా తయారవుతుంది. అంతే ఫ్రూట్ యోగర్ట్ సిద్ధమైనట్టే. దానిలో చిన్న పండ్ల ముక్కలు వేసుకుని తింటే భలే టేస్టీగా ఉంటుంది.



## 'కందిపొడి' రుచికి ఫిదా అవ్వాల్సిందే..!

తినడానికి ఎన్ని రకాల పదార్థాలున్నా... వాటిలో కొన్నింటిని తింటే మాత్రం మళ్లీ మళ్లీ తినాలనే అనుభూతి కలుగుతూ ఉంటుంది. ఆ కోవకు చెందిందే మన తెలుగు వంటకం 'కంది పొడి'. ప్రతి ఒక్కరు ఎంతో ఆస్వాదిస్తూ తినగలిగే వాటిల్లో ఇదీ ఒకటి. వేడివేడి అన్నంలో కందిపొడి కలిపి అందులో కాస్తా నెయ్యివేసి తింటే ఆ రుచి వర్ణించలేనిది.... మరెందుకు ఆలస్యం 'ఆంధ్ర స్పెషల్ కంది పొడి'ని వెంటనే చేసేద్దాం...

కందిపొడి తయారీకి కావాల్సిన పదార్థాలు...

కందిపప్పు కప్పు, పుట్నాల పప్పు కప్పు, మిరపకాయలు 10 నుంచి 12, జీలకర్ర 3 టీ స్పూన్లు, మెంతులు అర స్పూను, వెల్లుల్లి 10, ఉప్పు సరిపడినంత, కరివేపాకు సరిపడినంత, ఇంగువ కొంచెం.

**తయారీ విధానం...**


* పొయ్యిమీద బాణలి పెట్టి మొదట కందిపప్పును, కాసేపటి తర్వాత పుట్నాల పప్పును వేసి చక్కగా వేయించి పక్కన పెట్టుకోవాలి.

* బాణలిలో స్పూన్ నూనె వేసి..అందులో జీలకర్ర, ఎండుమిర్చి, మెంతులు, కరివేపాకు.. చివరగా వెల్లుల్లి వేసి వేయించుకోవాలి. సన్నని మంట మీద మాత్రమే వేయించుకోవాలి. మాడిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలి.

* బాగా వేగాక ఈ మిశ్రమాన్ని మిక్సీ జార్‌లో వేసి..సరిపడా ఉప్పు, కొంచెం ఇంగువ వేసి మరీ మెత్తగా కాకుండా మిక్సీ చేసుకోవాలి.

* తర్వాత ఈ మిశ్రమానికి వేయించుకుని పెట్టుకున్న కందిపప్పు, పుట్నాల పప్పు జతచేసి పొడిగా అయ్యేవరకు మిక్సీ చేసుకోవాలి.

* కందిపప్పుతోపాటు, కందులు కూడా కలిపి వాడితే మరింత రుచిని ఆస్వాదిస్తారు.





* ఈ పొడిని ఇడ్లీతోపాటు ఇతర టిఫిన్లతో కలిపి తింటే చాలా రుచిగా ఉంటుంది.

గమనిక: కందులు, మెంతులు అదనపు రుచికోసం వినియోగించవచ్చు.

**కందిపొడి అన్నం...**

బాణలిలో రెండు లేదా మూడు స్పూన్ల నెయ్యివేసి, అందులో కరివేపాకు వేసి వేయించుకోవాలి. తర్వాత పైన తయారు చేసి పెట్టుకున్న కందిపొడిని నెయ్యిలో వేసి బాగా కలపాలి. తర్వాత అన్నం వేసుకుని కందిపొడి సరిగా కలిసేవరకు కలుపుకోవాలి. పొయ్యి ఆర్పివేసి... కొద్ది సేపటి తర్వాత తింటే రుచికరమైన కందిపొడి అన్నం తిన్న అనుభూతి మీ సొంతం.

# కర్నాటకలో జెడిఎస్ సంచలన నిర్ణయం

### లైగింక ఆరోపణలపై రేవణ్ణ సస్పెన్షన్
### సిట్ విచారణను స్వాగతించిన కుమారస్వామి
### నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్

**బెంగళూరు,ఏప్రిల్30 (వెలుతురు):** హసన్ సిటింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు కన్నడ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అదే సమయంలో జేడీఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ప్రజ్వల్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు పార్టీ కోర్ కమిటీ నిర్ణయం తీసుకుంది.ఇదిలా ఉంటే..ఈ పరిణామానికి ముందు ప్రజ్వల్ బాబాయ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి. కుమారస్వామి మీడియాతో మాట్లాడారు. ఈ వివాదం వెనక కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హస్తం ఉందని ఆరోపించారు. వెంటనే ఆయన్ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 'ఆ వీడియోల్లో ప్రజ్వల్ ముఖం కనిపిస్తోందా.. అవి అతడివేనన్న ఆధారం ఏంటి.. అయినా సరే నైతికత ఆధారంగా చర్యలు ఉంటాయి' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేస్తోందన్న మాజీ సీఎం.. వీడియో క్లిప్పులు ఉన్న పెన్‌డ్రైవ్‌లు ఎక్కడి నుంచి వచ్చాయి ఎవరు పంపిణీ చేశారనే విషయాలపైనా దర్యాప్తు సాగాలన్నారు. 'అసలు ఈ వీడియోల వెనక ఉన్నది ఎవరు? వారు స్త్రీల పరిరక్షకులా అలాగే తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు' అని అన్నారు. ప్రజ్వల్‌పై అభియోగాలు వాస్తవమని తేలితే చట్టప్రకారం శిక్ష తప్పదని గతంలో వెల్లడించారు. కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను



ప్రస్తావించిన ఆయన.. భాజపాకు, ప్రధాని మోదీకి ఈ కేసుతో సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఇక దేవేగౌడకు, తనకూ ఈ కేసుతో ఎటువంటి సంబంధం లేదన్నారు. అయితే మహిళలతో అసభ్యకర వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ప్రజ్వల్‌కు పార్టీ షోకాజ్ నోటీసు కూడా జారీ చేసింది. 'ప్రజ్వల్ రేవణ్ణపై సిట్ దర్యాప్తును స్వాగతిస్తున్నాం. సిట్ విచారణ పూర్తయ్యే వరకు పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని మా పార్టీ జాతీయ అధ్యక్షుడికి సిఫార్సు చేస్తూ నిర్ణయం తీసుకున్నాం' అని జేడీ(ఎస్) కోర్ కమిటీ అధ్యక్షుడు జీటీ దేవెగౌడ తెలిపారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు తమ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకమని పార్టీ పార్టీ అధినేత హెచ్‌డి కుమారస్వామి అన్నారు. ప్రస్తుతానికి ప్రజ్వల్ రేవణ్ణను సస్పెండ్ చేశామని. సిట్ విచారణ పూర్తయిన తర్వాత నిందితుడు అని తేలితే.. పార్టీ నుంచి శాశ్వతంగా తొలగిస్తామని ప్రకటించారు. మరోవైపు తన కొడుకు ప్రజ్వల్ రేవణ్ణతో పాటు తనపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయని జేడీఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హెచ్ డీ రేవణ్ణ అన్నారు. తమపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అభియోగాలు రుజువైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. రేవణ్ణతో పాటు ఆయన తనయుడు ప్రజ్వల్ రేవణ్ణ వందలాది మంది మహిళలను లైంగికంగా వేధించినట్టు అనేక వీడియోలు బయటికొచ్చాయి. దీనిపై రేవణ్ణ విలేకర్లతో మాట్లాడారు. 'చట్టపరంగా దీనిని ఎదుర్కొంటాం. ఆ వీడియోలన్ని నాలుగైదేండ్ల క్రితం నాటివి. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా వాటిని బయట పెట్టారు. చట్టప్రకారం వారిని చర్యలు తీసుకోనివ్వండి'అని పేర్కొన్నారు.

# ఇవి న్యాయానికి, నేరానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు

### మేలు చేసినందుకే పొన్నవోలుకు పదవి నజరానా
### మోడీ చేతిలో జగన్ రిమోట్ కంట్రోల్
### ప్రచారంలో వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు

**కాకినాడ,ఏప్రిల్30(వెలుతురు):** ఇవి న్యాయానికి, నేరానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ ఓడిందంటే.. నేరం గెలిచిందని అర్థమని పేర్కొన్నారు. రావులపాలెంలో ఆమె మీడియాతో మాట్లాడారు. 'ధర్మానికి, డబ్బుకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి. రాజశేఖర్‌రెడ్డి పేరును సీబీఐ ఛార్జిషీట్‌లో చేర్చింది కాంగ్రెస్సేనని ఆరోపిస్తున్నారు. ఆయన పేరు ఎఫ్ఐఆర్‌లో కూడా లేకపోతే ఏఏజీ సుధాకర్‌రెడ్డి చేర్పించారు. మూడు కోర్టుల్లో పిటిషన్లు వేయించారు. సుధాకర్‌రెడ్డి పిటిషన్ల మేరకే వైఎస్ఆర్ పేరును సీబీఐ ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. ఆ కేసుల నుంచి జగన్ బయటపడాలంటే ఆయన పేరును ఛార్జిషీట్‌లో చేర్చాలనేది వారి ఉద్దేశం. కుమారుడై ఉండి కూడా తండ్రి పేరును చేర్పించారు. ఇలా ఎవరైనా చేస్తారా?ఎంత దుర్మార్గమిది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆరు రోజుల్లోనే పొన్నవోలుకు ఏఏజీ పదవిని జగన్ కట్టబెట్టారు. తండ్రి పేరు ఛార్జిషీట్‌లో చేర్పించిన దుర్మార్గం గురించి ఆంధ్రా ప్రజలు ఆలోచించాలి. గత ఐదేళ్లుగా.. జగన్ రిమోట్ కంట్రోల్ ప్రధాని మోదీ చేతిలో ఉందని షర్మిల మండిపడ్డారు. ఇకపోతే ఎన్నికల ప్రచారంలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల బిజీగా ఉన్నారు. తన సోదరుడు, ఏపీ సీఎం జగన్‌పై మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. జగన్‌కు చెల్లి అనే ప్రేమ ఉంటే, మీ బాధ నిజమే అయితే అవినాష్ రెడ్డి చేత నామినేషన్ విత్ డ్రా చేయించాలని కోరారు. నేను ఓడిపోతాననే బాధ సీఎం జగన్‌కు ఉంటే అవినాష్‌ను ఎన్నిక నుంచి తప్పించాలని సవాల్ విసిరారు. చిన్నమ్మ లేఖ రాసినట్టు అవినాష్ రెడ్డిని ఎందుకు పోటీ నుంచి తప్పించడం లేదని షర్మిల అడిగారు. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకానందరెడ్డి ఓడిపోతే మీరు ఎంత బాధపడ్డారు ? ఆ ఎన్నికల్లో వివేకాను ఓడించింది అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి కాదా ? అలాంటి వారికి టికెట్ ఇచ్చారు. నేను ఓడిపోతాననే నమ్మకం మీకు ఉంటే ఎందుకు భయం ? భయం లేకుంటే కుటుంబాన్ని మొత్తం ఎందుకు దించారు ? ఇంతమంది ఎందుకు ప్రచారం చేస్తున్నారు ? వైఎస్ఆర్ బిడ్డ, మీ చెల్లి అని చూడకుండా... నా గురించి... నా పుట్టుక గురించి.. నా పేరు గురించి ... ఎందుకు సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు ? జగన్‌కి ఓటమి భయం పట్టుకుంది. అందుకే ఈ చర్యలు చేస్తున్నారు. సీబీఐ విచారణ వద్దన్నారు. ఎందుకు విచారణ వద్దన్నారో జగన్ కడప ప్రజలకు సమాధానం చెప్పాలి. కడప లోక్ సభ పోలింగ్ ధర్మానికి, డబ్బుకి జరుగుతున్న ఎన్నికలు అని' షర్మిల స్పష్టం చేశారు. ఎన్నికలో వైసీపీ ఓడిపోతే నేరం గెలిచిందని అర్థం.




వైఎస్ఆర్ బిడ్డ ఎందుకు పోటీ చేస్తుందో జగన్‌కి అర్ధం అయ్యేలా చెప్తున్నా. అవినాష్ రెడ్డికి మళ్ళీ టికెట్ ఇవ్వడంతో పోటీలోకి దిగా. చిన్నాన్నను చంపించిన హంతకుడికే టిక్కెట్ ఇచ్చారు కాబట్టే పోటీలోకి దిగా. ఇతర ఏ వ్యక్తికి టిక్కెట్ ఇచ్చినా నేను పోటీ చేయకుండా ఉండే దాన్ని. చిన్నాన్నను దారుణంగా హత్య చేశారు. సీబీఐ దర్యాప్తు కావాలి అని జగన్ అడిగారు. అధికారంలో వచ్చాక అన్నారు. అదానికి పోర్టులు కట్టబెడుతుంది జగన్. వైఎస్ఆర్ మరణంలో రిలయన్స్ హస్తం ఉందని చర్చ జరిగినా ... అంబానీ చెప్పిన వాళ్లకు ఎంపీ పదవి. మణిపూర్ అల్లర్లు జరిగితే మాట్లాడకుండా రిమోట్ నొక్కితే సైలెంట్‌గా ఉంది జగన్ కదా..? మోదీ చేతిలో జగన్ రిమోట్ కంట్రోల్ అని' షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# ఉమ్మడి మేనిఫెస్టోలో మోడీ ఫోటో ఎందుకు లేదు

### ఢిల్లీ నుంచి ఫోన్ కాల్ రావడంతో తొలగింపు
### బిజెపి బలవంతపు మద్దతు ఇస్తోందని గుర్తించాలి
### బాబును బిజెపి నమ్మడం లేదని తెలుసుకోండి
### మేనిఫెస్టోలను అమలు చేసే ధైర్యం బాబుకు లేదు
### అందరినీ మోసం చేయడమే బాబు లక్ష్యం
### ప్రచారంలో సిఎం జగన్ విసుర్లు

**అన్నమయ్య,ఏప్రిల్30(వెలుతురు):** టీడీపీ, జనసేన మేనిఫెస్టోపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు హామీలన్నీ మోసమేనని బీజేపీ వైఖరితో అర్థమైందన్నారు. టీడీపీ, జనసేన మేనిఫెస్టోలో తమ ఫోటో వద్దని బీజేపీ గట్టిగా చెప్పిందని పేర్కొన్నారు. బాబు డిక్లేర్ చేసిన మేనిఫెస్టోలో మోదీ ఫోటో పెట్టొద్దని బీజేపీ తేల్చేసిందన్నారు. ముగ్గురు కూటమిలో ఉండి ముగ్గురు ఫోటోలను మేనిఫెస్టోలో పెట్టుకునే పరిస్థితి చంద్రబాబుకు లేదని ఎద్దేవా చేశారు. అవ్వాతాతలకు ఇంటివద్దకే అందే పెన్షన్‌ను ఆపిన దుర్మార్గుడు చంద్రబాబని ధ్వజమెత్తారు. మీ బిడ్డకు మంచి పేరు వస్తుందనే బాబు పెన్షన్లను అడ్డుకున్నాడని మండిపడ్డారు. తన మనిషిని నిమ్మగడ్డతో ఫిర్యాదు చేయించి పనెన్షన్‌ను అడ్డుకున్నాడని.. ప్రజల్లో వ్యతిరేకత రావడంతో తన కుట్రలను మనపై నెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు.. రాబోయే అయిదేళ్ల భవిష్యత్ కోసమని, జగన్‌కు ఓటేస్తే..పథకాలు కొనసాగింపు ఉంటుందని, చంద్రబాబుకు ఓటేస్తే పథకాలు ముగింపేనని అన్నారు. పొరపాటున బాబుకు ఓటేస్తే.. పసుపుపతి నిద్రలేస్తాడని, వదల బొమ్మాళి అంటూ పేదల రక్తం తాగుతాడని హెచ్చరించారు. బాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమేనన్నారు. 2014లో చంద్రబాబు చేసిన మోసాలు గుర్తున్నాయా?. రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? రూ. 87,612 కోట్ల రుణాలు మాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? అంతేకాదు.. పెట్టుబడి సాయం కింద బాబు ఏనాడు ఒక్క రూపాయి ఇవ్వలేదు . 14 ఏళ్లలో బాబు ఏనాడు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వలేదు. డ్వాక్రా రుణాలు రద్దు చేస్తానన్నాడు.. చేశాడా?. రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? ఆడబిడ్డ పుడితే రూ. 25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు.. చేశాడా? గర్భిణీ స్త్రీలకు రూ. 10 వేలు ఇస్తానన్నాడు.. ఇచ్చాడా? గ్యాస్ సిలిండర్‌పై రూ. 100 సబ్సిడీ ఇస్తానన్నాడు.. ఇచ్చాడా? బ్యాంకుల్లో పెట్టిన బంగారాన్ని విడిపిస్తానన్నాడు.. విడిపించాడా?అంటూ జగన్ విమర్శలు చేశారు. పిల్లలను బడులకు పంపే తల్లులకు ఇచ్చే అమ్మఒడిని రూ.17 వేలుకు పెంచాం అన్నారు. ఏపీలో టీడీపీ,జనసేన , బీజేపీ కూటమి మేనిపెస్టో విడుదల చేసింది. ఈ మేనిఫెస్టోలో బీజేపీ ముద్ర లేదు. కనీసం మోదీ ఫోటో లేదు. కానీ కూటమి సింబల్ మాత్రం ఉంది. ఈ మేనిఫెస్టో కార్యక్రమంలో ఏపీ బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ సిద్దార్థ నాథ్ సింగ్ పాల్గొన్నారు. మేనిఫెస్టోకు తమ సపోర్టు ఉంటుందన్నారు. అయితే ఆయన మేనిఫెస్టో ఆవిష్కరణ చేయలేదు. చంద్రబాబు, పవన్ మాత్రమే చేశారు. ఈ ఘటనలపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన మేనిఫెస్టోలో మోదీ ఫోటో లేకపోవడంతో భిన్నంగా స్పందించారు. మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తున్నా.. మేనిఫెస్టోపై మోదీ బొమ్మ లేదన్నారు. మూడు పార్టీలు కలసి రెడీ చేసిన మేనిఫెస్టోలో మొదట మోదీ బొమ్మ ఉందని.. తర్వాత ఢిల్లీ నుంచి వారికి ఫోన్ కాల్ వచ్చిందన్నారు. మోదీ ఫోటో మేనిఫెస్టోలో పెట్టవద్దని చెప్పారని జగన్ ప్రకటించారు. అందుకే మేనిఫెస్టో ప్రకటన ఆలస్యమ యిందన్నారు. కూటమిలో ముగ్గురు ఉన్నా మోదీ ఫోటో పెట్టుకోలేని పరిస్థితి చంద్రబాబుకు లేదని ఎద్దేవా చేశారు. ముగ్గురు కూటమిలో ఉండి.. ముగ్గురు ఫోటోలను మేనిఫెస్టోలో పెట్టుకోలేకపోయారని విమర్శించారు. జగన్ మేనిఫెస్టో పెట్టి అమలు చేశాడు కాబట్టి వాటిపై ఓ రూపాయి ఎక్కువే ఇస్తామని చంద్రబాబు చెబుతున్నారని జగన్ మండిపడ్డారు. వైసీపీ మేనిఫెస్టోకు కౌంటర్ గా వారు కూడా లిస్ట్ చదువుతున్నారని.. ఈ లిస్ట్‌లో స్కీంలు ఉన్నాయి అనుకుంటే నా మీద తిట్లు, శాపనార్థాలు, బెదిరింపులు, బూతులు, అబద్దాల హామీలు ఉన్నాయన్నారు. మీ సంస్కారానికి ఒక నమస్కారం, జగన్ ను ఎందుకు చంపకూడదు అంటు దారుణంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. చేతకాని వారికి కోపమేక్కువ అని ఒక సామెత ఉంది. చంద్రబాబు, నువ్వు పేదలకు చేసిన మంచేమిటి అంటే సమాధానం లేదన్నారు. పాత మేనిఫేస్టో అమలు చేసింది లేదు, మరి కొత్త మేనిఫేస్టోకి విశ్వనీయత ఏమిటి, విలువ ఏమిటి అంటే కూడా సమాధానం రాదన్నారు. ప్రజలకు జవాబు చెప్పకుండా జగన్ తిడితే ఎం ప్రయోజనం అని ప్రశ్నించారు. ఎవరు ఇంటి ఇంటికి మంచి చేశారు, ఎవరు ప్రజల్ని మోసం చేశారనేది, వారి చరిత్ర అందరికి తెలుసని జగన్ వ్యాఖ్యానించారు.





# పోలింగ్ విధులపై నేటినుంచి శిక్షణ

**భూపాలపల్లి,ఏప్రిల్30 (వెలుతురు):** లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ విధులపై మే 1, 2 ,3 తేదీల్లో ట్రైనింగ్ క్లాసులు నిర్వహించనునట్లు జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణ తదుపరి పీవో, ఏపీవోలకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. మే 1, 2న 397 మంది పీఓలు, 425 మంది ఏపీఓలకు, 3న 789 మంది ఓపీవోలకు శిక్షణ ఉంటుందన్నారు.

ఉదయం 9 గంటలకు భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిసోరి ఉన్నత పాఠశాలలో రిపోర్టు చేయాలన్నారు. శిక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్టాఫ్ మేనేజ్?మెంట్ ఆఫీసర్లను ఆయన ఆదేశించారు. అంతకుముందు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ భవేశ్ మిశ్రా 18 దరఖాస్తులను స్వీకరించారు.

# తెలంగాణలో మళ్లీ కెసిఆర్‌దే హవా

### గడపగడపకు ప్రచారంలో జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట,ఏప్రిల్30(వెలుతురు):** తెలంగాణలో మళ్లీ కేసీఆర్ హవా మొదలైంది. కేసీఆర్‌తోనే తమకు రక్ష అని ప్రజలు నమ్ముతున్నారని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సూర్యాపేట




నియోజ కవర్గంలో ఇంటింటికి ప్రచారానికి జగదీష్ రెడ్డి శ్రీకారం చుట్టారు. సూర్యాపేట రూరల్ మండలం సోలిపేట, సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పలు వార్డులలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నాలుగేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ కక్షపూరిత వైఖరి, నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యంతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలే మాకు వివరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు తోడు దొంగలే అని, వారి రాద్ధాంతాలను ప్రజలు గమించారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ లోపాయకారీ ఒప్పందాలు ఒక్కొక్కొటిగా బహిర్గతమైతున్నాయని వివరించారు. బీజేపీ ముస్లిం రిజర్వేషన్ల రద్దు పేరుతో మొత్తం రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ÷రిలిటీసుల డ్రామాతో మోదీతో రేవంత్ లోపాయికారీ ఒప్పందం బయటపడిందన్నారు. ఆ ఒప్పందంలో భాగమే రేవంత్ కి నోటీసుల డ్రామాలు అనీ ఆరోపించారు. బీజేపీకి రేవంత్‌తో ఒప్పందం లేకుంటే కవితను అరెస్ట్ చేసినట్లు అరెస్ట్ చేయాలి డిమాండ్ చేశారు. ఆరు రోజుల కేసీఆర్ పర్యటనతో వార్ వన్ సైడే అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత రాష్ట్ర పరిస్థితుల్లో మార్పు తథ్యం అన్నారు.

# గాజు గుర్తుపై హైకోర్టుకు జనసేన

### ఫ్రీ సింబల్ నుంచి తొలగించాలని పిటిషన్

**అమరావతి,ఏప్రిల్30 (వెలుతురు):** స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తు కేటాయిస్తూ ఈసీ తీసుకున్న నిర్ణయంపై హైకోర్టులో జనసేన పిటిషన్ వేసింది. తమకు కేటాయించిన గాజు గ్లాసును ఇతర




అభ్యర్థులకు కేటాయించొద్దంటూ ఆ పార్టీ జనరల్ సెక్రటరీ ఈ పిటిషన్‌లో కోరారు. ఈ గుర్తును ఫ్రీ సింబల్ నుంచి తొలగించాలని ఈసీకి వినతి పత్రం ఇచ్చామని ఆ పార్టీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. రెండోసారి కూడా వినతిపత్రం ఇచ్చినా ఇప్పటివరకూ నిర్ణయం తీసుకోలేదన్నారు. తెదేపా, భాజపాతో జనసేన పొత్తులో ఉన్న కారణంగా.. ఈ గుర్తును స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించటం వల్ల కూటమికి నష్టం వస్తుందన్నారు. మరోవైపు జనసేన ఇచ్చిన అభ్యర్థనపై 24 గంటల్లో ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని ఈసీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ వ్యాజ్యంలో తెదేపా సైతం వాదనలు వినిపించేందుకు అనుబంధ పిటిషన్ వేసింది. జనసేన పోటీలో లేని పలు శాసనసభ, లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం 'గాజు గ్లాసు' గుర్తు కేటాయించింది. తెదేపా, భాజపాతో పొత్తుల్లో భాగంగా జనసేన 21 శాసనసభ, 2 లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తోంది. ఆ పార్టీ బరిలో లేని నియోజకవర్గాల్లో గాజు గ్లాసు గుర్తును ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్స్ జాబితాలో పెట్టి, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించింది. ఎన్డీయే కూటమి ఓటర్లలో గందరగోళం సృష్టించి, ఓట్లు చీల్చేందుకు వైకాపాయే ఈ కుట్రకు తెరలేపిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

# ఓబులాపురం మైనింగ్ వ్యవహారం

### సుప్రీంను ఆశ్రయించిన న్యాయవాదులు

**న్యూఢిల్లీ,ఏప్రిల్30(వెలుతురు):** అక్రమ మైనింగ్‌తో ఏపీ, కర్నాటక రాష్ట్రాల సరిహద్దులు చెరిపివేశారన్న ఆరోపణలతో 14 ఏళ్లుగా మైనింగ్ జరుపుకుండా నిలుపుదల చేశారని ఓబులాపురం మైనింగ్ కంపెనీ న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో కేంద్ర పర్యావరణ కమిటి పరిశీలన జరిపి కేంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేసిందని న్యాయవాదులు తెలిపారు. సీఈసీ సూచనలతో రాష్ట్రాల సరిహద్దులను ఖరారు చేస్తూ.. కేంద్రం రెండు రాష్ట్రాలకు ఆదేశాలు పంపిందని వాటిని రెండు రాష్ట్రాలు ఆమోదించాయని ఓబులాపురం సంస్థ న్యాయవాదులు వెల్లడించారు. సరిహద్దు వివాదం కొలిక్కి వచ్చిన నేపథ్యంలో మైనింగ్ లీజులకు సంబంధించిన సరిహద్దులను కూడా ఖరారు చేసి తిరిగి మైనింగ్ జరుపుకునే వెసులుబాటు కల్పించాలని న్యాయవాదులు విజ్ఞప్తి చేశారు. అక్రమ మైనింగ్ సరిహద్దులు చెరిపివేతపై దాఖలైన ప్రధాన పిటిషన్‌తో పాటే దీనిని విచారిస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది. జులై చివరి వారంలో విచారణ చేపడుతామని ధర్మాసనం స్పష్టం చేసింది.

# ఢిల్లీ కాంగ్రెస్ తాత్కాలిక చీఫ్‌గా దేవంద్రయాదవ్

**న్యూఢిల్లీఏప్రిల్30(వెలుతురు):** కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ విభాగం తాత్కాలిక అధ్యక్షుడుగా దేవేంద్ర యాదవ్ ను ఆ పార్టీ అధిష్ఠానం నియమించింది. ఆయన నియామకం తక్షణం అమల్లోకి వచ్చినట్టు ఏఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. పంజాబ్ ఏఐసీసీ ఇన్‌చార్జి కూడా ఆయన కొనసాగుతారని పేర్కొంది. డీపీసీసీఐ చీఫ్ పదవికి అరవిందర్ సింగ్ లవ్లీ రాజీనామా చేయడంతో తాజా నియామకం జరిగింది. కీలకమైన ఢిల్లీ యూనిట్ చీఫ్ పదవికి దేవేందర్ యాదవ్ పేరుతో పాటు రాజేష్ లిలోతియా, అభిషేక్ దత్ పేర్లు కూడా పరిశీలనకు వచ్చినట్టు డీపీసీసీ వర్గాలు సోమవారం ఉదయం తెలిపాయి. కాగా, డీపీసీసీ చీఫ్ పదవికి అరవీందర్ సింగ్ లవ్లీ శనివారంనాడు రాజీనామా చేయడం పార్టీలో ఒకింత కలకలం రేపింది. ఢిల్లీ యూనిట్ వ్యతిరేకత వ్యక్తం చేసినప్పటికీ లోక్‌సభ ఎన్నికల్లో 'ఆప్'తో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడం తనకు అసంతృప్తి కలిగించినట్టు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు పంపిన రాజీనామా లేఖలో లవ్లీ అసంతృప్తి వ్యక్తం చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com